జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ | బుధవారం 15 ఏప్రిల్ 2026 | సంపుటి : 01 | సంచిక : 282 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ

- బీజేపీ తొలి సీఎంగా రికార్డ్
- బిహార్‌లో బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఎంపికైన సమ్రాట్ చౌధరీ
- నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు
- బుధవారం లోక్‌భవన్‌లో సీఎంగా బాధ్యతలు చేపట్టనున్నట్లుగా సమాచారం.

## 45 లక్షల మందికి క్వాంటం..
# ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ

- దేశంలో తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీల ఆవిష్కరణ
- 1 ఎస్,1క్యూ క్వాంటం టెస్ట్‌బెడ్‌లను జాతికి అంకితం చేసిన సీఎం చంద్రబాబు
- క్వాంటం టెక్నాలజీకి అమరావతిని లాంచ్ పాడ్‌గా మారుస్తాం
- ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో 1ఎస్ ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలీటీ, మేథాటవర్స్‌లో 1 క్యూ పేరిట మరో క్వాంటం సిస్టం ఏర్పాటు



**అమరావతి**

ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్‌లో ఓ సరికొత్త టెక్ అధ్యాయం ప్రారంభమైంది. దేశంలోనే తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ ఆవిష్కృతమైంది. అమరావతిలోని ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ, గన్నవరంలోని మేధా టవర్స్ వద్ద ఏర్పాటు చేసిన 1 ఎస్, 1 క్యూ క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాతికి అంకితం చేశారు. క్వాంటం టెక్నాలజీకి అమరావతిని లాంచ్ పాడ్‌గా మారుస్తామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీలను ప్రారంభించిన అనంతరం క్వాంటం రంగ నిపుణులు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు - మిగతా3లో



# ఈ ఏడాది వర్షాలు తక్కువే!

- నైరుతి రుతుపవనాలపై ఎల్‌నినో ప్రతికూల ప్రభావం
- ఈ ఏడాది సాధారణం కంటే తక్కువగా వర్షాలు పడుతాయని ఐఎండీ అంచనా
- సాధారణ సగటులో 92 శాతం వర్షపాతం నమోదుకావచ్చని వెల్లడి
- ఎల్‌నినో వల్ల వర్షాలపై ప్రతికూల ప్రభావం ఉంటుందని అంచనా

**అమరావతి**

దేశవ్యాప్తంగా ఈ ఏడాది నైరుతి రుతుపవనాల వర్షపాతం జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. దీర్ఘకాలిక వర్షపాత అంచనాల ప్రకారం ఈ సీజన్‌లో వర్షపాతం సాధారణ సగటులో 92 శాతంగా ఉండవచ్చని పేర్కొంది. దీనికి అదనంగా లోటుగా 5 శాతం మార్పు ఉండవచ్చని తెలిపింది. ఐఎండీ అంచనాల ప్రకారం వర్షపాత - మిగతా3లో



## ఛత్తీస్‌గఢ్ పవర్‌ప్లాంట్‌లో బాయిలర్ పేలుడు..

- 10 మంది మృతి.. 40 మందికి గాయాలు
- ప్రమాద స్థలంలో శిథిలాల కింద మరికొందరు కార్మికులు చిక్కుకుని ఉన్నట్లు అనుమానం
- ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్

## రాజ్యాంగాన్ని బీజేపీ, ఆరెస్సెస్ ఆలోచనలు ధ్వంసం చేస్తున్నాయి

- కాషాయ పార్టీ ఓట్ల దొంగతనానికి పాల్పడుతోంది
- బీజేపీ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తోంది
- బంగాల్‌లో బీజేపీ ఓటు చోరీ చేసేందుకు మమతా ప్రభుత్వమే అవకాశం ఇచ్చింది
- రాహుల్ గాంధీ ఆరోపణలు





## 850కి లోక్‌సభ స్థానాలు

- డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు
- మహిళా రిజర్వేషన్ల అమలుకు కేంద్రం సిద్ధం
- దేశంలోని చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు
- 2011 జనాభా లెక్కల ప్రకారమే లోక్‌సభ సీట్ల పెంచాలని బిల్లులో ప్రతిపాదించిన కేంద్రం
- ఈనెల 16న లోక్‌సభలో ప్రవేశపెట్టనున్న కేంద్రం

## కుంభమేళా తరహాలో
# గోదావరి పుష్కరాలు



దిశానిర్దేశం చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

వివరాలు వెల్లడించిన పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

**అమరావతి**

2027లో వచ్చే గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు. త్వరలోనే రాజమహేంద్రవరంలో కూటమి నాయకులతో గోదావరి పుష్కరాలపై సమీక్షా సమావేశం నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. నిడదవోలు నియోజకవర్గంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖ ద్వారా జరుగుతున్న అభివద్ధి పనుల వివరాలను ఆరా తీసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. వివరాలను మంత్రి దుర్గేష్ వెల్లడించారు. మంగళగిరిలోని ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వివిధ అంశాలపై చర్చించారని, - మిగతా3లో

# తారెత్తిస్తున్న ఎండలు, వడగాడ్పులు



- నేడు 42-44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం
- రాష్ట్రంలో మరింత ప్రభావం చూపనున్న ఎండలు, వడగాడ్పులు
- నేడు కోస్తా, రాయలసీమలో 42-44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం
- ఎండ తీవ్రత, ఉక్కపోతపై ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్న అధికారులు

**అమరావతి**

రాష్ట్రంలో వేసవి కాలం మొదలు కావడంతో రోజురోజుకీ ఎండలు, వడగాడ్పులు పెరిగిపోతున్నాయి. ఉదయం 10 గంటలు దాటిందంటే చాలు ప్రజల ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు హడలిపోతున్నారు. ఎండ తీవ్రత, వడగాల్పులు, ఉక్కపోత పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ఎండ తీవ్రత మరింత ప్రభావం చూపనుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది. కడప జిల్లాలోని ఒంటిమిట్టలో ఈ రోజు - మిగతా3లో



## ఆర్టికల్ 370 రద్దు తర్వాత పూర్తిగా అమల్లోకి రాజ్యాంగం

- డెహ్రాడూన్ పర్యటనలో ప్రధాని మోదీ
- ఢిల్లీ, డెహ్రాడూన్ ఎకనామిక్ కారిడార్ ప్రారంభం
- చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమల్లో జాప్యం జరగడానికి వీల్లేదు
- ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేసిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలిచింది
- హరిద్వార్‌లో జరగనున్న కుంభమేళా సందర్భంగా ఉత్తరాఖండ్‌ను శుభ్రంగా ఉంచాలని పిలుపు

## నారీ శక్తి వందన్ బిల్లుకు అందరూ
# మద్దతివ్వాలి

- రాజకీయ పార్టీల సీఎం లేఖ
- నారీ శక్తి వందన్ అధినియం మహిళా సాధికారతకు, దేశ ఉన్నతికి దోహదపడుతుందన్న చంద్రబాబు
- ప్రభుత్వం, పరిపాలన, చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరగాలి
- మహిళా రిజర్వేషన్లపై అంతా ఒకే స్వరం వినిపించాలి



**అమరావతి**

మహిళా శక్తికి చట్టబద్ధ గౌరవం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు తన వంతు చొరవ తీసుకున్నారు. 'నారీ శక్తి వందన్ అధినియం' బిల్లుకు దేశవ్యాప్తంగా ఏకగ్రీవ మద్దతు కూడగట్టాలని రాష్ట్రంలోని అన్ని పార్టీలకు లేఖలు రాశారు. ప్రభుత్వం, పరిపాలన, చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమన్నారు. చారిత్రాత్మక ఘట్టంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 2029 ఎన్నికల నుంచే మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు చేసేలా తీసుకువస్తున్న 'నారీ శక్తి వందన్' చట్ట సవరణ బిల్లుకు మద్దతు పలకాలని లేఖలో కోరారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు నారీ శక్తి వందన్ అధినియంకు పార్లమెంట్‌లో మద్దతివ్వాలని రాజకీయ పార్టీల అధ్యక్షులు, రాష్ట్రంలోని రాజ్యసభ, లోక్‌సభ ఎంపీలకు సీఎం చంద్రబాబు లేఖ రాశారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్, ఏపీసీసీ - మిగతా3లో

## భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదు బహుముఖ ప్రజ్ఞాశాలి

**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

**నవ భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగుజాడలే ఆదర్శం కావాలి**

**శాసనసభ్యులు షాజహాన్ భాష**

**మదనపల్లిలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు**



**మదనపల్లి, ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండా బహుముఖ ప్రజ్ఞాశాలి అని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం మదనపల్లిలోని శేష సాయి కళ్యాణ మండపంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ భాష, ఇన్‌చార్జ్ డిఆర్వో చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి దామోదర్ రెడ్డి, జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొని డా.బిఆర్.అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారిని ఒకే వర్గానికి చెందిన నాయకుడిగా చూడడం సరైంది కాదని, ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు సమాజంలోని ప్రతి వర్గానికి మార్గదర్శకంగా ఉన్నాయని తెలిపారు. సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి విలువలను స్థాపించడానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాజ్యాంగం ద్వారా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలు మాత్రమే కాకుండా మహిళలు, కార్మికులు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు కూడా విస్తృతమైన హక్కులు లభిస్తున్నాయని తెలిపారు.మహిళలకు స్వాతంత్ర్యం వచ్చిన తొలి రోజునుంచే ఓటు హక్కు కల్పించడం అంబేద్కర్ గారి దూరదృష్టికి నిదర్శనమని, సమాన పనికి సమాన వేతనం, విద్యా అవకాశాలు, ఉద్యోగాల్లో సమానత్వం వంటి అంశాలు మహిళా సాధికారతకు బలమైన పునాది వేశాయని అన్నారు. కనీస వేతనాల చట్టం, కార్మిక హక్కులు వంటి అనేక సంస్కరణలు ఆయన దూరదృష్టిని ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. సమాజంలోని ప్రతి వర్గాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమమైనదిగా నిలిచిందని పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు షాజహాన్ భాష మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి కృషిని స్మరించుకోవడం ప్రతి భారత పౌరుడి బాధ్యత అని అన్నారు. ఆయన అడుగుజాడలను ఆదర్శంగా తీసుకుని సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి విలువలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరూ కలిసి పనిచేసినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పేర్కొన్నారు.కార్యక్రమం అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ మరియు డిఆర్డిఏ సంయుక్తంగా పీఎం అజయ్ పథకం కింద 25 మంది లబ్ధిదారులకు రూ.27 లక్షల విలువైన చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి నాగేశ్వర రావు, ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.ఏం. పర్వీన్ తాజ్, శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ భావన, మదనపల్లి మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ జి.శివరాం, రాష్ట్ర మాల మహానాడు ప్రెసిడెంట్ వై. సుదర్శనం, డివిఎంసి మెంబర్లు పి.శ్రీనివాసులు, చంద్రశేఖర్, ఎస్. రామకృష్ణ, జి.వెంకటరమణ, బాస్ పి.టి.యం. శివప్రసాద్, ఏం.ఆర్.పి. ఎస్.నరేంద్ర, బహుజన సేన చందు, ఎస్సీ ఎస్టీ నాయకులు బొజ్జప్ప, దివాకర్, పోతపోలు రెడ్డప్ప, పి.వెంకటరమణ దళిత సంఘర్షణ సంస్థ చిన్నప్ప, బి.రమణ వివిధ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్ని వనికిస్తున్న క్యాన్సర్ మహమ్మారి..

**క్యాన్సర్‌కు కారణాలు ఏమిటి? ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రమాదమే... అధికారుల నిర్లక్ష్యంపై ఆందోళన**







**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) ఏప్రిల్::14** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వేగంగా పెరుగుతున్న ప్రాణాంతక వ్యాధుల్లో క్యాన్సర్ ఒకటి. జీవనశైలి మార్పులు, కాలుష్యం, ఆహారపు అలవాట్లు, రసాయనాల వినియోగం వంటి కారణాల వల్ల ఈ వ్యాధి కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా క్యాన్సర్ బాధితుల సంఖ్య పెరుగుతుండడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. క్యాన్సర్‌కు ప్రధాన కారణాలు ౖ పొగ త్రాగడం, గుట్కా, పాన్ మసాలా వినియోగం మద్యం అధికంగా సేవించడం కాలుష్యంతో కూడిన గాలి, నీరు రసాయన ఎరువులు, పురుగుమందులు అధికంగా వాడిన ఆహారం ఫాస్ట్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్ అధిక వినియోగం శారీరక వ్యాయామం లేకపోవడం కుటుంబంలో క్యాన్సర్ చరిత్ర ఉండటం ప్లాస్టిక్ పాత్రల్లో వేడి ఆహారం నిల్వ చేయడం పరిశ్రమల నుంచి వచ్చే విషపూరిత వ్యర్థాలు ఇవి చేస్తే క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువ రోజూ పొగాకు ఉత్పత్తులు వాడేవారిలో నోటి క్యాన్సర్ ప్రమాదం అధికం. కాలుష్య వాతావరణంలో పనిచేసేవారికి ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉంటాయి. అధిక కొవ్వు ఆహారం తీసుకునేవారిలో కడుపు, ప్రేగు సంబంధిత క్యాన్సర్ ప్రమాదం పెరుగుతుంది.వ్యాధి నివారణకు అధికారులు తీసుకోవాల్సిన చర్యలు గుట్కా, పొగాకు ఉత్పత్తులపై కఠిన చర్యలు పరిశ్రమల కాలుష్య నియంత్రణ తాగునీటి నాణ్యతపై పర్యవేక్షణ గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాలు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ప్రమాదకర రసాయనాల వినియోగంపై నియంత్రణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో స్క్రీనింగ్ సదుపాయం అయితే ఈ అంశాలపై అధికారులు తగిన స్థాయిలో స్పందించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. కాలుష్యం పెరుగుతున్నా, గుట్కా విక్రయాలు జరుగుతున్నా, అవగాహన కార్యక్రమాలు తక్కువగా ఉన్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. క్యాన్సర్ రాకుండా ముందుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ౖ పొగ త్రాగడం పూర్తిగా మానేయాలి గుట్కా, పాన్ మసాలా వాడకూడదు తాజా కూరగాయలు, పండ్లు తీసుకోవాలి ప్రతిరోజూ వ్యాయామం చేయాలి శరీర బరువు నియంత్రణలో ఉంచాలి మద్యం తగ్గించాలి లేదా మానేయాలి ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి వార్షిక ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి అసాధారణ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి జాగ్రత్తలు పాటిస్తే క్యాన్సర్‌ను ముందుగానే అరికట్టవచ్చు సమయానికి పరీక్షలు చేయించుకోవడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అధికారులు కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## చూచిరేవులగూడెంలో గిరిజన భూముల ఆక్రమణపై ఏఎస్‌పి ఆగ్రహం

--ఎల్‌టీఆర్ 1/70 చట్టం ఉల్లంఘనపై కేసులు నమోదు చేయాలని, అక్రమ నిర్మాణాలు వెంటనే నిలిపివేయాలని డిమాండ్.

--ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ భూములపై అక్రమ నిర్మాణాలు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కుంజ శ్రీను హెచ్చరిక.



**కూనవరం ప్రజాజ్యోతి ఏప్రిల్ 14 :** కూనవరం మండలం చూచిరేవులగూడెం గ్రామంలో సోందే లక్ష్మయ్యకు చెందిన సర్వే నంబర్లు 13/3, 13/4 భూములను గిరిజనేతరులు (నాన్ ట్రైబల్స్) అక్రమంగా ఆక్రమించి భవన నిర్మాణాలు చేపడుతున్న ఘటనపై ఆదివాసీ సంక్షేమ పరిషత్ (ఏఎస్‌పి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆక్రమణకు గురైన స్థలాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల భూమిని గిరిజనేతరులు ఏ రూపంలో పొందినా అది ఎల్‌టీఆర్ 1/70 చట్టం, అలాగే 1978 సవరణ సెక్షన్ 3(5) ప్రకారం పూర్తిగా చెల్లదని స్పష్టం చేశారు.ఈ అక్రమ ఆక్రమణలకు పాల్పడిన వారిపై ఎల్‌టీఆర్ సెక్షన్ 6-ఏతో పాటు, ఆదివాసీలను బెదిరించినందుకు గాను ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం సెక్షన్ 3(1)(జి), బీఎన్ఎస్ సెక్షన్లు 447, 506 కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్, ఐటిడిఏ అధికారులు తక్షణమే స్పందించి అక్రమ నిర్మాణాలను నిలిపివేసి బాధితులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. లేకపోతే ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని కుంజ శ్రీను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భూమి అసలైన వారసులు కూడా పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వేడుకలు

**ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం**




**రాయచోటి ఏప్రిల్ ,14 ప్రజా జ్యోతి** ,అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాయచోటి మాసాపేట వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించడం జరిగినది. జిల్లా అధ్యక్షులు నరసింహులు జిల్లా సహాధ్యక్షుడు జి నాగేంద్రబాబు మాట్లాడుతూ అంబేద్కర్ నిమ్మ జాతి వర్గాలకు ఆదర్శప్రాయుడని రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచ మేధావిని పేర్కొన్నారు భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత న్యాయశాఖ మంత్రిగా విధులు నిర్వహించి ప్రజల యొక్క మన్ననలను పొందారని అన్నారు. సామాజిక సమరసత కోసం తన జీవితాంతం పోరాటం చేసి నిమ్మ జాతి వర్గాలకు హక్కులను సాధించడంలో సఫలీకృతుడు అయ్యాడని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ వెంకటరమణ ,జిల్లా మీడియా ఇంచార్జ్ కే వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి శ్రీని వాసులు జిల్లా సిపిఎస్ కన్వీనర్ రమేష్, వివిధ మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కెవి సుబ్బరాయుడు సంబేపల్లి రెడ్డి శేఖర్, వెంకటయ్య,నాగేంద్ర ప్రసాద్ నాగరాజు, జనార్ధన్, ఓబులేసు, అన్నయ్య నాయక్ నాగమణి నాయక్ కలకడ ఆంజనేయులు, రామాపురం మల్లికార్జున,పెద్దవండం చలపతి, చిన్న మండ్యం మనోహర్, ఏడుకొండలు, లక్కి రెడ్డి పల్లి రామ్మోహన్, గాలివీడు రెడ్డయ్య రాజు తదితర ఆపస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు



**దొర్నిపాడు ప్రజాజ్యోతి న్యూస్. మార్చి14 (టి. అఖిల్ రిపోర్టర్ )** దొర్నిపాడు మండలంలోని క్రిష్టిపాడు గ్రామసచివాలయం లో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు సచివాలయ సిబ్బంది మరియు క్రిష్టిపాడు గ్రామ టీడీపీ నాయకుడు బుచ్చయ్య గారి వెంకటరామిరెడ్డి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి అయన చేసిన గొప్పతన్నాని చాటిచెప్పడం జరిగింది భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక సంస్కర్త డా. బి.ఆర్. అంబేద్కర్ జన్మదినోత్సవం (ఏప్రిల్ 14, 1891) ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి లేదా భీమ్ జయంతిగా జరుపుకుంటారు. దళితులు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ఆయన, అస్పృశ్యత నిర్మూలనకు కృషి చేశారు. ఈ రోజును సమానత్వ దినోత్సవంగా కూడా పరిగణిస్తారు భారత రాజ్యాంగ సభ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్‌గా రాజ్యాంగాన్ని రూపొందించి, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అందించారు. దళితుల హక్కులు, మహిళల సాధికారత, కార్మికుల సంక్షేమం కోసం పోరాడారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలలో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి, స్మరించుకోవడం జరుగుతుంది అంబేద్కర్ జీవితం మరియు ఆలోచనలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు

## రాయచోటి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు




**రాయచోటి ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా రాయచోటి పట్టణంలోని ఎస్.ఎన్ కాలనీలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన దేశానికి అందించిన అమూల్యమైన సేవలను, ముఖ్యంగా సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం చేసిన కృషిని నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ గారి ఆశయాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ గారి సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారా సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

## రామాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు




**రామాపురం ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** రామాపురం మండల అధ్యక్షులు గాలివీటి సురేంద్ర రెడ్డి గారి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా రామాపురం మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన దేశానికి అందించిన అమూల్యమైన సేవలను, ముఖ్యంగా సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం చేసిన కృషిని నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, ఆగ్రో వెంకటరామిరెడ్డి గంప సుబ్బరాయుడు బండపల్లి భయ్యా రెడ్డి మాజీ సర్పంచ్ మునీర్ భాష చెన్నూరు బాబు గువ్వల చెరువు అజాం రామాపురం మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు పోశాల దర్బార్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ గారి ఆశయాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ గారి సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారా సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

## పలు సమస్యలపై గ్రామసభ...

**గ్రామసభలో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి తాహిర్ హుస్సేన్.........**




**చాగలమర్రి , ఏప్రిల్14 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మండల కేంద్రమైన చాగలమర్రిలోని ఎంపీడీవో కార్యాలయం సభా భవనంలో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పలు సమస్యలపై గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో , ప్రత్యేక అధికారి తాహిర్ హుస్సేన్ డిప్యూటీ ఎంపీడీవో పంచాయతీ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తారకేశ్వరి సభ ప్రారంభానికి ముందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి తాహిర్ హుస్సేన్ మాట్లాడుతూ వివిధ గ్రామపంచాయతీలలో నెలకొన్న సమస్యలపై ఎప్పటికప్పుడు నివేదికలు తయారుచేసి అందజేయాలన్నారు. మౌలిక వసతులు, కాలువలు, డ్రైనేజీ కాలువలు, త్రాగునీటి సమస్య, రోడ్లు, పరిసరాల పరిశుభ్రతలపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ చూపించి ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని హెచ్చరించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి అన్సర్ భాష, తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా నాయకుడు చల్లా నాగరాజ్ యాదవ్, కొలిమి హుస్సేన్ వల్లి, సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన యువ క్రీడాకారులకు వాలీబాల్ కిట్లు పంపిణీ చేసిన మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మురళి.





**అనంతగిరి మండలం. ఏప్రిల్ 14. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** గిరిజన యువత క్రీడలపై ఆసక్తి పెంచుకొని క్రీడారంగంలో ఉన్నతశిఖరాలకు ఎదగాలని అనంతగిరి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు పిలుపునిస్తూ యువతను ప్రోత్సహిస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. ఎగువ శోభ గ్రామ పంచాయతీ పరిధి మరద గూడ. కొత్తవలస. హెక్టగూడ గ్రామాల గిరిజన యువ వాలీబాల్ క్రీడాకారులకు అనంతగిరి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు చిట్టం మురళి మంగళవారం నాడుహెక్టగూడ గ్రామంలో వాలీబాల్ క్రీడ పోటీలు నిర్వహించి క్రీడాకారులకు వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి అధ్యక్షుడు మాట్లాడుతూ క్రీడలు అనేవి మానసిక ఉల్లాసాన్ని.నూతన ఉత్సాహాన్ని అందిస్తాయని క్రీడాకారులు వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని ముందుకెళ్తే క్రీడల్లో రాణిస్తారని సూచించారు. ముఖ్యంగా నేటి యువకులు విలువైన క్రీడలను మరచి విలాసాలకు అలవాటుపడుతూ మద్యం.గంజాయి వంటి. మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలు నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో గిరిగ్రామాలలో వివిధ రకాల పోటీలు నిర్వహించి యువతను ప్రోత్సహించే కార్యక్రమం చేపడుతుందని అన్నారు. గిరిజన క్రీడాకారులకు జనసేన పార్టీ అండదండలు ఎల్లవేళలా ఉంటాయని. ఈ అవకాశాన్ని యువ క్రీడాకారులు సద్వినియం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా వాలీబాల్ సీనియర్ క్రీడాకారుడు లింగమూర్తి మాట్లాడుతూయువత చెడు అలవాట్లకు బానిస కాకుండా దూరంగా ఉండాలని అప్పుడే మంచి ఆలోచనలతో ముందుకు వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ క్రీడాకారులు కెప్టెన్ రాజు. వైస్ కెప్టెన్ శ్రీరాములు. భీముడు.సింహాద్రి మనోజ్.వశీకర జనసేన పార్టీ నాయకులు సాగర

# హక్కుల అణచివేతపై కార్మిక తిరుగుబాటు తథ్యం

## ఏప్రిల్ 26 -29 వరకు తిరుపతి లో జరుగునున్న ఏఐటీయూసీ రాష్ట్ర 18వ మహాసభలను విజయవంతం చేయండి

### నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి,పాత చట్టాలను అమలు చేయాలి

### ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగ సుబ్బారెడ్డి



**మదనపల్లె ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** పాలకుల విధానాల వల్ల హరించుకుపోతున్న కార్మిక హక్కులను, చట్టాలను కార్మిక పోరాటాలు ద్వారానే సాధించుకోవాలని లకార్మిక హక్కులను అణచివేయాలని చూస్తే చరిత్ర పునరావృతమవుతుందని, తిరుగుబాటు తప్పదని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగ సుబ్బారెడ్డి హెచ్చరించారు.మంగళవారం మదనపల్లి స్థానిక ఎస్టీయు కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా సమితి సమావేశం సురేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక కార్మిక హక్కులపై దాడులు పెరిగాయన్నారు. బ్రిటీష్ కాలం నుంచి పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి, లేబర్ కోడ్లను తీసుకురావడాన్ని తీవ్రంగా విమర్శించారు. ఎనిమిది గంటల పని విధానాన్ని కాదని, 12 గంటల పనిని అమలు చేసేందుకు రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. గత 15 ఏళ్లుగా 50 లక్షల మంది షెడ్యూల్ కార్మికుల కనీస వేతనాల్లో పెంపుదల లేదన్నారు. ఆశా, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల వేతనాల పెంపును పాలకులు నిరాకరిస్తున్నారని తెలిపారు. రూ. ఎనిమిది వేల కోట్ల నిధులు ఉన్నా, 30 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కేటాయించకపోవడం విస్మయానికి గురిచేస్తోందన్నారు. రాయలసీమలో కొత్తగా వస్తున్న పరిశ్రమల్లో స్థానికులకు కాకుండా బయటి వ్యక్తులకు ఉద్యోగాలివ్వడం దారుణమని పేర్కొన్నారు.దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలు లాభాల బాటలో నడుస్తున్న పరిశ్రమలను నష్టాలు సాకుతో ప్రైవేటీకరణ చేసి,కారు చౌకగా అమ్మేస్తున్నారని విమర్శించారు.కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.అరకొర వేతనాలతో కార్మికులతో పని చేయించుకుంటున్నారని, కాంట్రాక్టు/ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ను పర్మినెంట్ చేసి, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.సీపీఐ జిల్లా కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ కార్మిక ఓట్లతో రెండో వచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టసభల్లో కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేస్తూ, కార్పొరేట్ల సేవలో పాలకులు మునిగిపోతున్నారని విమర్శించారు.కార్మికులకు విస్మరిస్తే ప్రభుత్వాల పతనం ఖాయం అన్నారు.కార్మిక సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలకు సీపీఐ ఎర్రజెండా అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,ఉప ప్రధాన కార్యదర్శి సలీం భాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్, వేణు గోపాల్ రెడ్డి, నర్సింహులు, ముభారక్,తిరుమల, దేవా, యశోదమ్మ,హసీనా రెడ్డయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా భారతరాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు





**రాయచోటి ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం మాసాపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటేశ్వరరావు అధ్యక్షతన అంబేద్కర్ గారి విగ్రహానికి గజమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఏరియా కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, సిపిఐ ఎమ్మెల్ లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావుళ్ళూరు విశ్వనాథ్, బీఎస్పీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు యుగేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నకృష్ణ మాట్లాడుతూ దళిత సామాజిక వర్గంలో జన్మించి భావి భారత రాజ్యాంగాన్ని నిర్మించి బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేలా, దళితులు అన్ని రంగాల్లోను ముందుకు రావాలని కాంక్షించిన మేధావి, స్వేచ్ఛా సమానత్వం, సేవాభావంతో అందరూ సమానమే అని బావించిన మేధావి భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ నాగేశ్వరరావు గారు, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ యూనియన్ ప్రెసిడెంట్ రెడ్డన్న గారు , రైతు సంఘం అన్నమయ్య జిల్లా కార్యదర్శి రంగారెడ్డి గారు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు బత్తల రమణగారు, బీఎస్పీ రాయచోటి అసెంబ్లీ నాయకులు నాగేశ్వరావు గారు, సిపిఐ నాయకులు పి ఆంజనేయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటి వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్
### నివాళులు అర్పించిన మాజీ మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్, మాజీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, దళిత, గిరిజన,బలహీన వర్గాల నాయకులు
### జై భీం నినాదాలతో హోరెత్తిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రాంగణం



**రాయచోటి ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** డా.బాబా సాహెబ్ అంబేద్కర్ నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత అని వైఎస్ఆర్ సిపి నాయకులు అన్నారు.రాయచోటి పట్టణంలోని వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,మాజీ కౌన్సెలర్లు, ప్రజా ప్రతినిధులు, దళిత, గిరిజన, బలహీన వర్గాల నాయకులు కలసి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్, వైఎస్ఆర్ సిపి సెల్ జిల్లా అధ్యక్షుడు చుక్కా అంజనప్ప, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యుడు సగినాల శివ శంకర్, విశ్రాంత డిప్యూటీ తహసీల్దార్ తిమ్మారెడ్డి తదితర వైఎస్ఆర్ సిపి నాయకులు మాట్లాడుతూ లౌకిక రాజ్య స్థాపనే లక్ష్యంగా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాంగ బద్దంగా హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్ కే దక్కిందన్నారు. భారత జాతిని జాగృత పరిచిన ఆదర్శమూర్తి మహోన్నత వ్యక్తి అని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, న్యాయశాస్త్ర నిపుణుడు, ఆర్థిక వేత్త, సామాజిక శాస్త్రజ్ఞుడు,చరిత్ర కారుడు,రాజనీతి కోవిదుడుగా అంబేద్కర్ పేరు ప్రఖ్యాతులు పొందారన్నారు. అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకున్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో మాజీ సిఎం వైఎస్ జగన్ బడుగు, బలహీన వర్గాల కోసం కృషి చేస్తున్నారన్నారు. అప్పటి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కృషితో రాయచోటి పట్టణంలో జాతీయ నాయకుల విగ్రహాలు ఏర్పాటుకావడం ఆనందంగా ఉంది.రాయచోటి పట్టణంలో జాతీయ రహదారిపై అప్పటి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కృషితో గతంలో అంబేద్కర్, మహాత్మా గాంధీ, పూలే, అన్నమయ్య, అబ్దుల్ కలాం మహానుభావుల విగ్రహాలను చిరస్థాయిగా నిలిచేలా ఏర్పాటు చేయడం గర్వంగా, ఆనందంగా ఉందన్నారు. విజయవాడ నగరం నడిబొడ్డున స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని19 ఎకరాల్లో రూ. 400 కోట్ల వ్యయంతో 206 అడుగులతో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నిర్మింపచేశారని, ప్రపంచంలోనే ఇది ఎత్తైన అంబేద్కర్ విగ్రహం కావటం విశేషమన్నారు.ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి,వారి ఆశయ సాధనకు కృషి చేసినప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి పట్టణ కన్వీనర్ నవాజ్, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి షబ్బీర్, సుగవాసి శ్యామ్, మేధావుల నియోజక వర్గ ఫోరమ్ జానం రవీంద్ర యాదవ్, ఎస్ టి సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బుల్లి వెంకట రమణ, విశ్రాంత డిప్యూటీ తహసీల్దార్ తిమ్మారెడ్డి, ఖలీల్, జయశంకర్ రెడ్డి, గుణ్ణికుంట్ల శేఖర్, జయచంద్రా రెడ్డి జాకీర్ హుసేన్,ఎలక్ట్రానిక్ నిస్సార్, బసిరెడ్డి,ఎస్ సి సెల్ జిల్లా కార్యదర్శులు వండాడి శ్రీహరి వాసు,జల్లా అనీల్ కుమార్, రాజ్ కుమార్, గంగులప్ప,ఓబుల పాణి,మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు రెడ్డెయ్య, సురేష్, శ్రీనివాసులు, వైఎస్ఆర్ నాగరాజు ఆంజనేయులు, పి ఎం నాగరాజు, నాగార్జున, రెడ్డిబాబు జాలా మహేష్, ఆదినారాయణ,రామాంజులు, రామకృష్ణ, వెంకటేసు అంజి తిరుమలేసు చెంచయ్య సీతారాం వీర రామచంద్ర వెంకట రమణ,గంగాధర్, భాస్కర్, రత్నవేలు ఆనంద్ విజయ్, మణికంఠ, ఓబులేసు,సాయి కుమార్, నాగార్జున, చెంచయ్య, సంతోష్, రాంబాబు,గణేష్,వెంకట రమణ,శ్రీకాంత్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమానత్వ సమాజ నిర్మాణానికి అంబేద్కర్ ఆశయాలే మార్గం



**బాపట్ల ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు సమానత్వ సమాజ నిర్మాణానికి మార్గదర్శకమని పలువురు వక్తలు పేర్కొన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో అసోసియేట్ డీన్ ఇంచార్జ్ డా. కే. చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్య, సామాజిక న్యాయం, సమాన హక్కుల కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. మహిళలకు సమాన హక్కులు కల్పించడంలో ఆయన పాత్ర విశేషమని పేర్కొన్నారు.డా. శ్రీరేఖ మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడాలంటే యువత చైతన్యం కీలకమని అన్నారు.డా. కే. సుశీల, డా. సి. సంధ్యారాణి మాట్లాడుతూ అంబేద్కర్ జీవితమే శ్రమ, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని చాటి చెబుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో డా. టి. మధుమతి, డా. టి. శ్రీనివాసరావు, డా. షేక్ అబ్దుల్ సలాం, డా. జి. విజయ్ కుమార్, డా. కృష్ణన్ తేజ్, డా. మురళి నాయక్, డా. అక్షయ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, ఏఈఎల్పీ జర్నలిజం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిరస్మరణీయులు.



**పాలకొల్లు ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం. ఏప్రియల్ 14.** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రజానీకం ఎన్నటికీ మరువని చిరస్మరణీయులని పెనుమదం నీటి సంఘం అధ్యక్షులు దేవరపు దొరబాబు అన్నారు.పోడూరు మండలం పెనుమదం గ్రామంలో ఆనపకాయల దిబ్బ, పెద్ద పేట కాలనీ, అప్పి చెరువు కాలనీ ల వద్ద స్థానిక నాయకులు ఆయా ప్రాంతాల పెద్దలు, యూత్ కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జన్మదిన వేడుకలలో ఆయన కూటమి నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఆయా ప్రాంతాలలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పెదపేట లో అయన మాట్లాడుతూ విద్య, సమానత్వం, మహిళా సాధికారత ఆవశ్యకతను అప్పట్లోనే అంబేద్కర్ సమాజానికి తెలిపారన్నారు. చదువుకోండి, సమీకరించండి, పోరాడండి” అనేది ఆయన ఇచ్చిన నినాదం అని తెలిపారు. అయన ఆశయాలను పాటించాలన్నారు.మాజీ సర్పంచ్ తానేటి బాబురావు ఎంపీటీసీ మానేపల్లి శ్రీధర్ సొసైటీ అధ్యక్షులు కడలి ఆంజనేయులు దేవస్థానం చైర్మన్ తంగెళ్ల సత్యనారాయణ టిడిపి గ్రామ కార్యదర్శి దిద్దే హరికృష్ణ బిజెపి నాయకులు దొమ్మేటి గిరి కుసుమె ఆడమ్స్ సంఘ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

- ఆయన జీవితం ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తిదాయకం
- అణగారిన వర్గాల ఆత్మబంధువు బాబాసాహెబ్
- అంబేద్కర్ ఆశయమే కూటమి సిద్ధాంతం
- ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** బడుగు ,బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకుని పొందూరు మండలం బురిడి కంచరాం , ఎచ్చెర్ల మండల కేంద్రంలో.జై భీమ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనతోనే నవ సమాజ స్థాపన జరుగుతుందన్నారు. ఎన్నోఅవమానాలను సహించి ,దేశ చరిత్రలో తనకంటూ ఒక స్థానాన్ని సుస్థిరం చేసుకున్న భారత రాజ్యాంగ రూపకర్త అని కొనియాడారు. అణగారిన వర్గాలకు ఆయన ఆత్మబంధువు ,విద్య లేకపోతే స్వేచ్ఛ సాధ్యం కాదు , స్వేచ్ఛ లేకపోతే సమానత్వం అసాధ్యం అని, ఒక దేశ భవిష్యత్తు, అక్కడి యువత విద్యపై ఆధారపడి ఉంటుంది అని స్పష్టంగా తెలియజేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఆయన జీవన యాత్ర, ఆశయాలు, సమాజానికి చూపిన మార్గం మనందరికీ శాశ్వత ప్రేరణ అని అన్నారు.ఆయన జయంతి సందర్భంగా, విద్య, సమానత్వం, న్యాయం అనే విలువలను మన జీవితాల్లో ఆచరించి ,ఆయన చూపిన దారిలో నడుస్తూ సమ సమాజ నిర్మాణానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొందూరు పి. ఎ .సి.ఎస్ చైర్మన్ వండాన మురళి, ఎంపీటీసీ బొత్స రమణ,బీజేపీ మండలం అధ్యక్షులు గొర్లె వెంకటరావు, ముఖ్య నాయకులు పిన్నింటి అప్పలనాయుడు, వండాన కిరణ్, వండాన సాయిరాం, పిసిని గోవిందరావు, ఇప్పిలి సూరయ్య, వాళ్ళ రమణ, పిసిని వెంకటనారాయణ మురళీ, ఈసర్ల గణేష్,బురిడికంచరాం, ఏచ్చెర్ల అంబేద్కర్ యువజన సంక్షేమ సంఘాల నేతలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బనగానపల్లె కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ గారి జయంతి వేడుకలు

**బనగానపల్లె ఎప్రిల్ = 14 ప్రజాజ్యోతి** ఈరోజు బనగానపల్లె కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ బాలు యాదవ్ గారి ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, దళిత,బడుగు,బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత, భారతరత్న డా॥ బి.ఆర్.అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా కోవెలకుంట్ల లో ఉన్న అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి మా ఘన నివాళులు అర్పించిన బనగానపల్లె కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ బాలు యాదవ్ గారు మరియు నంద్యాల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వై.సంజీవ కుమార్.

**బనగానపల్లె కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ బాలయాదవ్ మాట్లాడుతూ..**

అంటరానితనం, కులవివక్ష పై పోరాడి గుడిలోకి, బడిలోకి దళితులకు, ప్రవేశం కల్పించిన పోరాటయోధుడు, రాజ్యాంగ నిర్మాత, రచన దురంధరుడు, బహుముఖ ప్రజ్ఞా వంతుడు, న్యాయకోవిదుడు, బాబా సాహెబ్ అంబేద్కరి గారి జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.భారత దేశానికి, గొప్ప రాజ్యాంగము అందించిన మహోన్నత వ్యక్తిని కొంత మంది స్వార్థ పరులు రాజకీయ రంగులు పులిమి దళితులకే పరిమితం చేస్తున్నారని, అంబేద్కర్ గారూ అందరి నాయకుడని, అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందించాలని పోరాడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ గారని బాలు యాదవ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆయన కీర్తిని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అన్ని ప్రజా సంఘాల నాయకులు అభిమానులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి



పూలమాల వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

# మున్సిపల్ కమిషనర్ వైఖరి నశించాలి



**నంద్యాల ఎప్రిల్ = 14 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లాలో మున్సిపల్ ఆఫీసు అందుబాటులో ఆవిష్కరించిన అంబేద్కర్ జయంతి రోజు బాబాసాహెబ్ అంబేద్కర్ కు అవమానం -రాజకీయ నాయకులు పేర్లు పెద్దగా పెట్టి అంబేద్కర్ పేరు చిన్నగా ముద్రించిన కమిషనర్-నేమ్ బోర్డు తీసేయకపోతే ధర్నా నిర్వహిస్తాం-ఎస్సీ ఎస్టీఅట్రాసిటీ పరీక్ష కమిటీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు బొంత మహేష్ అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు పాల్గోన్నారు

# గర్భిణులు,బాలింతలు పౌష్టికాహారంపై అవగాహన కలిగి ఉండాలి

: ఐసీడీఎస్ పీఓ అరుణ



**ఎటపాక, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**పోలవరం జిల్లా ఎటపాక మండల పరిధిలోని లక్ష్మీపురం అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం 'పోషణ్ పఖ్వాడా' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ అరుణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అంగన్‌వాడీ కేంద్రాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలు సరైన పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన తరాలను తీర్చిదిద్దవచ్చని ఆమె అన్నారు.గర్భధారణ ప్రారంభమైనప్పటి నుంచే బయట లభించే ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ఇంట్లో తయారు చేసే తాజా, శుభ్రమైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల తల్లి ఆరోగ్యంతో పాటు పుట్టబోయే శిశువు కూడా బలంగా ఎదుగుతాడని వివరించారు. చిన్న పిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వడం వల్ల వారి మానసిక వికాసంపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఫోన్‌లకు అలవాటు పడితే సృజనాత్మకత తగ్గి చెడు అలవాట్లకు దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లలను మంచి మార్గంలో నడిపించాలని కోరారు.పోషణ్ పఖ్వాడా కార్యక్రమాలు లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ నెల 9 నుండి 23వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో 'పోషణ్ పఖ్వాడా' కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని పోషకాహారంపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం విలేజ్ ఆర్గనైజేషన్ సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణులు, బాలింతలు మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# లిఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**మెలియాపుట్టి (ప్రతినిది ) ప్రజా జ్యోతి ఏప్రిల్ 14** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు గారు.పాతపట్నం నియోజకవర్గం, పెద్ద పద్మాపురం ,మెలియాపుట్టి మండలం,తేది: 14-04-2026 పాతపట్నం నియోజకవర్గం మెలియాపుట్టి మండలం పెద్ద పద్మాపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, ముఖ్య అతిధిగా పాల్గొన్న బీజేపీ శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు గారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు గారు మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ... కుల నిర్మూలన కోసం కృషి చేసిన అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. అంబేద్కర్ జయంతి



సందర్భంగా భారత రాజ్యాంగం రూపశిల్పి దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ భారతవానికి చేసిన సేవలను ఆయన గుర్తు చేశారు. సామాజిక రాజకీయ హక్కుల కోసం జీవితాంతం పోరాటం చేశారని అన్నారు. దేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం ఆయన ఎనలేని కృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు దుక్క శ్రీకాంత్ రెడ్డి గారు, పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి సలాన రాఘవగారు,సర్పంచ్ ప్రతినిధి శ్రీధర్ మాలతీ గారు, వూజ



ఉర్లాన ఋషిగారు, హిందీ పండిట్ లింగాల సంజీవరావు, రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ ఎ. గణశ్యామ్ గారు, జనసేన నాయకులు రట్టి పాల్గుణరావు గారు,వసంతరావు గారు, షణ్ముఖరావు గారు, శివ మహంతి, చలపతిరావు, బీజేపీ నాయకులు పడాల షణ్ముఖరావు గారు, బడియాల బాబురావు గారు,నక్క వెంకటరావుగారు వంజంగి రమేష్గారు పోలాకి మురళీకృష్ణగారు వైశ్యరాజు శ్రీనివాస్గారు భోగేశ్వరావుగారు పాపారావుగారు ఖగేశ్వరరావుగారు గ్రామస్తులు, విద్యార్థులు పాల్గున్నారు.

# నేటి నుండి శ్రీ కామాక్షి వైద్యం నాదేశ్వర శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

**ప్రజా జ్యోతి న్యూస్, చెన్నూరు, ఏప్రిల్14** దక్షిణ కాశీగా (మధ్య కైలాసం) ప్రసిద్ధి పొందిన శ్రీ పుష్పగిరి పుణ్యక్షేత్రంలో15 తేదీ బుధవారం నుండి శ్రీ వైద్యనాథేశ్వర శ్రీ లక్ష్మీ చెన్నకేశవ బ్రహ్మ స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమవుతాయి.15వ తేదీ బుధవారం అంకురార్పణం, 16వ తేదీ గురువారం హంస వాహనము,17 తేదీన శుక్రవారం సింహా వాహనము, మరియు హంస వాహనము, 18వ తేదీ శనివారము అష్టోత్తర కలిశాభిషేకం, 19వ తేదీన ముద్రయ వాహనము. చందన అలంకారము, హనుమంతు వాహనము, 20వ తేదీన సోమవారం అక్షయ తృతీయ, నంది వాహనము, పూలంగి సేవ, గరుడ వాహనము, 21వ తేదీ మంగళవారం కళ్యాణోత్సవము, 22వ తేదీ బుధవారం రథోత్సవం, హస్వ వాహనము, 23వ తేదీ గురువారం తీర్థ వారి, త్రిశూల స్థానము, భజానవరోహణము, రిచ్ వాహనము వంటి కార్యక్రమాలు అత్యంత వైభవంగా స్వామివారి కళ్యాణం జరుగుతుందని భక్తులు ఎల్లరు పాల్గొని తీర్థ ప్రసాదరావు స్వీకరించి స్వామి వారి కృపకు కృప పొందగలరు,




# అంబెడ్కర్ ఆశయాలను కొనసాగిద్దాం.

ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి.



**14-04-2026 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు** ఘనంగా భారతరాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ 135వ జయంతి వేడుకలు దళిత సామాజిక వర్గంలో జన్మించి భావి భారత రాజ్యాంగాన్ని నిర్మించి బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేలా, దళితులు అన్ని రంగాల్లోను ముందుకు రావాలని కాంక్షించిన మేధావి, స్వేచ్చా సమానత్వం, సేవాభావంతో అందరూ సమానమే అని బావించిన మేధావి భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి పేర్కొన్నారు..నేడు భావి భారత మేధావి డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ 135వ జయంతి సందర్భంగా అనంతపురం పట్టణంలోని వైస్సార్సీపీ జిల్లా పార్టీ కార్యాలయం నందు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు

# ప్రజాసంఘాల ఆద్వరంలో ఘనంగా బిఆర్ అంబేద్కర్ గారి 135 జయంతి వేడుకలు.



**కోవెలకుంట్ల ఎప్రిల్ = 14 ప్రజాజ్యోతి** కోయిలకుంట పట్టణంలోని జమ్మలమడుగు సర్కిల్ నందు బిఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బనగానపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి ప్రముఖ పారిశ్రామికవేత్త జి సూర్యనారాయణ రెడ్డి టిడిపి నాయకులు డాక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా ఆయన స్ఫూర్తితో నేటి యువత సేవ గుణంతో ముందుకు సాగలని వెనకబడిన కులాల విద్యార్థులు చదువు మధ్యలో మానుకోవడానికి గల కారణాలు తెలుసుకొని వారికి సహాయ సహకారాలు అందించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎం సుధాకర్, ,మెట్ల రమేష్, ఓబులేసు,రంగమ్మ, వెంకటయ్య, దేవరాజు, నవీన్, దండు రామసుబ్బయ్య ,కిరణ్ ,నరేష్, విశ్వనాథం, వడ్డే సుబ్బరాయుడు, రఘు, వెంకటసుబ్బయ్య, ఆదిశేషు ,ఎగ్గొన్ని ఓబులేసు ,పట్నం సుబ్బరాయుడు, మురళి, రాములమ్మ, లింగన్న, నరసింహుడు ,రాముడు ,కిట్టు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు



**బనగానపల్లె ఎప్రిల్ = 14 ప్రజాజ్యోతి ప్రతినిది** మంగళవారం నాడు బనగానపల్లె పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో మాల మహానాడు ఆధ్వర్యంలో రోగులకు పాలు బెడ్లు పంచారు తదనంతరం అవుకుమెట్ట సర్కిల్లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి రాష్ట్ర కార్యదర్శి మారం నాగరాజు ఇరువురు మాట్లాడుతూ స్వేచ్ఛ సమానత్వం సామాజిక న్యాయానికి శాశ్వత పునాది వేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు ప్రభుత్వ సిబ్బంది మాల మహానాడు జిల్లా కార్యదర్శి కే శివుడు మాలమానుడు మండల అధ్యక్షుడు కొత్తపేట నరసింహుడు తదితర మాల మహానాడు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు

# ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు

**ఆళ్లగడ్డ ఎప్రిల్ = 14 ప్రజాజ్యోతి ప్రతినిది** ఆళ్లగడ్డ పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో మంగ్లవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆళ్లగడ్డ రూరల్ సిఐ బి.వి. రమణ గారు రూరల్ ఎస్సై వరప్రసాద్ గారు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీఐ బి.వి. రమణ గారు మాట్లాడుతూ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి అపారమైన సేవలు అందించారని తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యకు ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు



# అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు





**తేది. 14/04/2026. ప్రజాజ్యోతి రిపోర్టర్:–** యం.నరేష్. పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ అంబేద్కర్ ఆదర్శప్రాయులు, అందరివాడు,ప్రపంచ మేధావి అంటూ ప్రెస్ మీట్ లో కొనియాడిన ఎమ్మెల్యే నేటి తరం యువత ప్రతి ఒక్కరూ కూడా అంబేద్కర్ గారు ఆశయ సాధనకు కృషి చేయాలి పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక కోర్టు కూడలి దగ్గర అంబేద్కర్ స్మృతి వనం వద్ద ఎన్డీఏ కూటమి నాయకులు,దళిత సంఘాలతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తూ జై భీమ్ అంటూ నినాదాలు తెలిపిన అనంతరం మీడియా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే అంబేద్కర్ ఆదర్శప్రాయులు, ప్రపంచ మేధావి,అందరివాడు అంటూ కొనియాడారు అలాగే నేటి యువత ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు అదేవిధంగా దళితుల అభ్యున్నతికై అహర్నిశలు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు,దళిత సంఘ నాయకులు,అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు

## భారత రాజ్యాంగ నిర్మాత, అందరికి సమానత్వంను కల్పించిన మహనీయుడు

### జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐ పి యస్



**నంద్యాల ఎప్రిల్ = 14 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా లో భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకుని నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయం నందు డా. బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐ పి యస్ డా. బి.ఆర్. అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ మహామేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా, దేశానికి ఎన్నోసేవలు అందించారు. రాజ్యాంగ పరిషత్తు సభ్యుడిగా విశేష శ్రమవహించి రాజ్యాంగం రచించినారు.సమాజంలో కుల, మత, లింగ విచక్షణ నిర్మూలనకు మరియు మహిళల సాధికారత కొరకు ఎంతో కృషి చేసిన మహనీయుడని స్మరించుకోవడం చాలా సంతోషం అని తెలియజేశారు.బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి తో పాటు దేశంలోని అన్ని వర్గాలకు ఆదర్శమూర్తి, ఉన్నతవర్గాల నుండి వివక్ష ఎదుర్కొంటూ, ఎన్ని ఇబ్బందులు వచ్చినా లక్ష్య సాధనలో వెనుకంజ వేయకుండా, ఉన్నత చదువులు చదివి, భారత దేశానికి రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన మహనీయుడు డా. బి.ఆర్ అంబేద్కర్. అలాంటి మహనీయుడి జయంతిని నిర్వహించుకోవడం దేశ పౌరులుగా మనందరి బాధ్యతన్నారు. సమాజంలో అన్ని వర్గాలకు సమానత్వం ఉండాలని,సమాన వేతనాలు ఉండాలని అందరికీ రాజ్యాంగం ద్వారా హక్కులను కల్పించారన్నారు. మహిళలకు ఎక్కడ సమున్నత స్థానం ఉంటే అక్కడ అభివృద్ధి ఉంటుందని భావించి, రాజ్యాంగంలో మహిళలకు సముచిత స్థానంను కల్పించిన విజ్ఞాన వేత్తన్నారు. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలుతో దేశంలో కుల, మత, లింగ విభేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు, సమాన వేతనాలు, సమానత్వంను కల్పించిన మహానీయుడు అలాగే యూనిఫామ్ సర్వీసులో ఉన్న మనం అందరం కూడా ఏలాంటి కుల, మత భేదాభిప్రాయాలు లేకుండా కలసి ఉండాలని డా.బిఆర్ అంబేద్కర్ రూపించిన మార్గంలో నడచి సమాజానికి, దేశానికి అవసరమైన సేవలు అందించాలని నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐ పి యస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి , ఎ ఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు ఇన్స్పెక్టర్లు మల్లికార్జున గుప్తా ,సూర్యమౌళి, రిజర్వు ఇన్స్పెక్టర్లు బాబు, సురేష్, విజయ నారాయణ, ఆర్ యస్ ఐ లు స్పెషల్ పార్టీ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తోటపల్లిలో ఘనంగా 'రాజ్యాంగ నిర్మాత' జయంతి వేడుకలు

## అంబేద్కర్ ఆశయ సాధనే యువతకు మార్గదర్శకం

## పూలమాలలు వేసి నివాళులర్పించిన కూటమి నేతలు



**ఎటపాక, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** భారత రాజ్యాంగ రూపశిల్పి, విశ్వమానవ సౌభ్రాతృత్వానికి నిలువుటద్దం, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఎటపాక మండలం తోటపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం గ్రామ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 'జై భీమ్' నినాదాలతో గ్రామ పరిసరాలు మారుమోగాయి. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, సామాజిక విప్లవకారుడిగా అంబేద్కర్ అందించిన సేవలు అజరామరమని కొనియాడారు. కుల రహిత సమాజ స్థాపనే ధ్యేయంగా ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదని, భారత పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిన మహనీయుడని నేతలు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగం అందించిన హక్కులను ప్రతి పేదవాడికీ చేరేలా చేయడం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. "శిక్షించు -- సంఘటించు -- పోరాడు" అనే నినాదంతో విద్యా ప్రాముఖ్యతను చాటిన అంబేద్కర్ బాటలో యువత పయనించాలని పిలుపునిచ్చారు. సమాజంలో వేళ్లూనుకున్న అసమానతలను రూపుమాపడంలో, మహిళా సాధికారతకు ఆయన వేసిన పునాదులు నేటి ఆధునిక భారతదేశానికి దిక్సూచిలా నిలిచాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్‌కు స్మృత్యంజలి ఘటించారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకను ఘనంగా నిర్వహించిన బిజెపి నాయకులు



**ప్రజా జ్యోతి న్యూస్, చెన్నూరు, ఏప్రిల్14** మండల కేంద్రమైన చెన్నూర్ లో సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదు ఆయన ఒక మహా తత్వవేత్త న్యాయవాది. ఆర్థిక శాస్త్రవేత్త మరియు సామాజిక సంస్కర్త సమాజంలో ఉన్న అసమానతులను కుల వివక్ష, అన్యాయాల పైన జీవిత పోరాటం చేశారు. విద్య పొందండి. సంఘటితము అవ్వండి పోరాడండి సందేశం ప్రతి యువకునికి మార్గదర్శకం కావాలని వారన్నారు, యువకుడికి మార్గదర్శకం విద్యుత్ ద్వారానే మనం పొందగలము, సమాజం గౌరవం పొందగలము అని ఆయన నిరూపించారు, అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం మన దేశాన్ని బలమైన పునాది. ఇందులో సమాన హక్కులు కల్పించడం ద్వారా సమాన సమాజాన్ని ఆయన నిర్మించాలని ఆశించారు, ఈరోజు ఆయన జయంతి సందర్భంగా ఆయన ఆలోచనలో మన జీవితంలో అమలు చేయాలని సంకల్పించాలి తేడా లేకుండా అందరికి సమాన గౌరవం కల్పించడం మన కర్తవ్యం గా భావించాలి, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చే గొప్ప నివాళి ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు పెడబల్లి వెంకటరామిరెడ్డి, పెడపల్లి సరోజమ్మ, రెడ్డి ప్రసాదు, గో దిన కాశి, కుక్క రాయ పల్లె మోహన్, చీమల అంకిరెడ్డి కార్యకర్తలు పార్టీ నాయకులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయాలను కొన సాగిద్దాం....



**మెలియాపుట్టి (ప్రతినిది) ప్రజా జ్యోతి ఏప్రిల్ 14** మెలియాపుట్టిలో ఘనంగా భారతరాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబెద్కర్ 135వ జయంతి వేడుకలు దళిత సామాజిక వర్గంలో జన్మించి భావి భారత రాజ్యాంగాన్ని నిర్మించి బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేలా, దళితులు అన్ని రంగాల్లోను ముందుకు రావాలని కాంక్షించిన మేధావి, స్వేచ్ఛా సమానత్వం, సేవాభావంతో అందరూ సమానమే అని బావించిన మేధావి భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని ˉూ=బ్రూ మండల పార్టీ అధ్యక్షుడు పోలాకి జయముని రావు, మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ పరపటి యోగేశ్వరరావు రెడ్డి, ముకుందపురం సర్పంచ్ సవర భాస్కరరావు, మెలియాపుట్టి మాజీ సర్పంచ్ సవర రామస్వామి మండల యూత్ అధ్యక్షుడు పరపటి రవికుమార్ రెడ్డి, కార్యకర్తలు,పేర్కొన్నారు..నేడు భావి భారత మేధావి డాక్టర్ బీఆర్ అంబెద్కర్ 135వ జయంతి సందర్బంగా మెలియాపుట్టి మండలంలోని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు

## నూతన వదువరులను ఆశీర్వదించిన శ్రీకాంత్ రెడ్డి



**నంద్యాల ఎప్రిల్ = 14 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లాలోని బోయలకుంట్ల గ్రామానికి చెందిన ముళ్ళ మునాప్ గారి కుమారుడు ముళ్ళ మాలి భాష వివాహ వేడుక ఘనంగా నిర్వహించబడింది. మూల మొనాప్ గారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు ఈ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కనిస వేతనాల సలాహా మండలి డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి మారియు దేవాలయ చైర్మన్ మాచర్ల వెంకటేశ్వర్లు మరియు మార్కస్ మసీదు చైర్మన్ ఖజా మోదిన్ కార్యక్రమానికి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివాహ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బోయలకుంట్ల గ్రామానికి చెందిన పలువురు టి డి పి కార్యకర్తలు కూడా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## బస్సు లారీ డి ప్రయాణికులకు స్వల్ప గాయాలు



**నంద్యాల ఎప్రిల్ = 14 ప్రజాజ్యోతి** నంద్యాల నుండి గిద్దలూరు వెళ్ళు రోడ్డు మార్గంలోని దొరబావి వంతెన వద్ద మంగళవారం ఆర్టీసీ బస్సు లారీ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న ప్రయాణికుల కు స్వల్ప గాయాలయ్యాయి. వాహనాలు కిలోమీటర్ల దూరంలో నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. ప్రమాద సూచిక బోర్డులు లేకపోవడశీ వల్లే ఇక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆరోపిస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని ప్రయానికులు కోరుతున్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



**బనగానపల్లె ఎప్రిల్ = 14ప్రజాజ్యోతి ప్రతినిది** బనగానపల్లె పట్టణం అవుకుమెట్ట దగ్గర రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ఆర్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ కు పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి..ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున హాజరైన దళిత సంఘాల నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు.. అంబేద్కర్ స్ఫూర్తితోనే నేడు రాష్ట్రంలోని సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం దళితుల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతోంది భారతరత్న, బాబా సాహెబ్ అంబేద్కర్ కు నివాళులర్పించడం అంటే అది మనకు మనం ఇచ్చుకునే గౌరవం..ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ జయంతిని ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంది అన్నారు జీవితాంతం దళితులు, నిమ్న వర్గాల ప్రజల హక్కులు, అణగారిన కులాల సమానత్వం, సామాజిక న్యాయం కోసం తపించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్.అన్నారు అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తితోనే నేడు మనమంతా ప్రజాస్వామ్య విధానాలతో ముందుకు సాగుతున్నాం నేటితరం రాజకీయ నాయకులు ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందిఅన్నారు నేడు అవుకుమెట్ట లో ఉన్న ఈ అంబేద్కర్ విగ్రహంను రోడ్డు విస్తరణలో భాగంగా వేరే ప్రాంతానికి తరలించాల్సి ఉంది ఇప్పటికే ఈ విగ్రహం శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో సరైన స్థలాన్ని ఎంపిక చేసి అక్కడ నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం అన్నారు స్థానిక నాయకులతో చర్చించి, చిరకాలం గుర్తుండేలా ప్రతిష్టాత్మకంగా తీసుకుని, అనువైన ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో అన్ని ప్రజాసంఘాలు పాల్గోన్నారు

# గౌరీదేవిపేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకం**

**వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు**



**ఎటపాక, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఎటపాక మండలం గౌరీదేవిపేట గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, స్పెషల్ అధికారి జి. నాగేశ్వరరావు (డిప్యూటీ తహసీల్దార్), గ్రామ కమిటీ అధ్యక్షుడు అమరవరపు రాము, మాజీ సర్పంచ్ ఉలవల శివకనకరాజు, మాజీ ఉప సర్పంచ్ మడకం నరసింహారావు, ఫిషరీస్ అసిస్టెంట్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాధాన్యతపై ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. యువత అంబేద్కర్ బాటలో నడిచి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక సమానత్వం, విద్యా విస్తరణ, దళితుల సాధికారత కోసం అంబేద్కర్ చేసిన పోరాటం చిరస్మరణీయమని తెలిపారు. రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన గొప్ప సంస్కర్తగా ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చంద్రు రాజా, పల్లంటి సత్యనారాయణ, కాటిబోయిన నాగేశ్వరరావు, మల్లేల లక్ష్మణరావు, ములకలపల్లి రమేష్, అద్దాల శ్రీను, సత్యనారాయణ, షేక్ రఫీ, మోహనరావు, గడ్డం కొండయ్య, పశువుల వైద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.

## మృతిచెందిన సుబ్బరాయుడు పార్థివ దేహానికి నివాళ్లులర్పించిన కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి



**నంద్యాల ఎప్రిల్ = 14** ప్రజాజ్యోతి నంద్యాల జిల్లా లోని బోయలకుంట్ల గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి కార్యకర్త చాకలి సుబ్బరాయుడు అనారోగ్య కారణాలతో నిన్న సాయంత్రం తన నివాసంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఈ ఉదయం సుబ్బరాయుడు గారి పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం శోకసంద్రంలో మునిగిన కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ధైర్యంగా ఉండాలని, గ్రామంలో అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ విషయమై గ్రామంలోని పలువురు టిడిపి కార్యకర్తలు సుబ్బరాయుడు గారి పార్థివ దేహానికి నివాళులర్పించి తమ సంతాపాన్ని తెలియజేశారు.

## ఉరవకొండ లో అంబేత్కర్ 135 వ జయంతి సందర్బంగా నివాళులు అర్పిస్తున్న వైసీపీ నాయకులు



**ఉరవకొండ ఏప్రిల్ 14 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** ఉరవకొండ లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా జోహార్లు అర్పిస్తున్న జడ్పిటిసి ఏసీ పార్వతమ్మ మరియు వైఎస్ఆర్సీపీ నాయకులు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయ నరసింహులు, ఏసి ఎర్రిస్వామి, పట్టణ కన్వీనర్ ఈడిగ ప్రసాద్,మినుగా బసవరాజు,గందోడి మారేష్ తదితరులు పాల్గొన్నారు.

## మడకశిర ఎమ్మెల్యే అవమానించారని రోడ్డుపై ధర్నా



**అనంతపురం ఏప్రిల్ 14 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు:-**మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తనను అవమానించారని మాజీ ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ మాల్య వంతం మంజుల ఆరోపించారు. అనంతపురంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి వైసీపీ మహిళా శ్రేణులను ఎమ్మెల్యే పోలీసులతో వెలివేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు న్యాయం చేయాలని కోరుతూ ఆమె రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. అంబేద్కర్ జయంతి రోజే దళిత మహిళకు అన్యాయం జరిగిందని ఆమె వాపోయారు. ఈ కార్యక్రమం లో వైసీపీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

# ఎటపాక సచివాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సమానత్వం -- సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చూపిన మార్గమే ఆదర్శం**

**పూలమాలలతో నివాళులు అర్పించిన మువ్వా శ్రీనివాస్, నాయకులు**



**ఎటపాక, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఎటపాక సచివాలయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు మువ్వా శ్రీనివాస్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ ఆశయాలు, సమాజానికి అందించిన అపార సేవలు, సమానత్వం కోసం చేసిన పోరాటాన్ని విశదీకరించారు. ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని, సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం నెలకొల్పడంలో ఆయన సిద్ధాంతాలు కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ గొడేటి రవి, మాజీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ నాయకుడు పసుపులేటి రాంబాబు, బీసీ సెల్ నాయకుడు గోజుల వీర్రాజు, బీజేపీ నాయకులు మోడే సతీష్ నాయక్, పంచాయతీ కార్యదర్శి ధనశేఖర్ పాల్గొన్నారు. సచివాలయ సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గన్నవరంలో వైభవంగా వారసిద్ది విఘ్నేశ్వర వార్షికోత్సవం

**భక్తి శ్రద్ధలతో విశేష పూజా కార్యక్రమాలు**

**పరిసర గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు**



**ఎటపాక, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలం గన్నవరం గ్రామం మంగళవారం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. గ్రామంలో వెలసిన శ్రీ వారసిద్ది విఘ్నేశ్వర స్వామి వారి నాలుగో వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా,శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం ఆలయ అర్చకులు స్వామి వారికి సుప్రభాత సేవతో కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం పంచామృతాలు, పలురకాల ఫలరసాలు, శుద్ధ జలాలతో విశేష అభిషేకాలు నిర్వహించి, నూతన వస్త్రాలు, రంగురంగుల పుష్పమాలలతో స్వామివారిని నేత్రపర్వంగా అలంకరించారు. భక్తులు తమ తమ గోత్రనామాలతో అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించి స్వామి ఆశీర్వాదాలు పొందారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గన్నవరం పరిసర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామి దర్శనం చేసుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చింతూరు డివిజన్ సమరసత సేవా ఫౌండేషన్ ధర్మ ప్రచారకులు కరి చిన్న శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహా గురుకులంలో సమస్యలు ఫుల్ వసతులు నిల్

**:- సిపిఐ సిపిఎం ఎంఆర్పియస్**

**విద్యార్థుల నోరు కొడుతున్న ప్రిన్సిపాల్ వార్డన్లను విధుల నుండి తొలగించాలి:- నాయకుల డిమాండ్**



**బ్రహ్మంగారి మఠం- ప్రజా జ్యోతి ఏప్రిల్ 14** మహా గురుకులంలో విద్యార్థుల సమస్యలు పట్టించుకునే నాథుడే లేరని సిపిఐ మండల కార్యదర్శి పెద్దలపల్లె ప్రభాకర్, సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్, ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు జ్ఞానేశ్వర్రావు, ఎంఎస్పి మండల అధ్యక్షుడు సగిలి సుభాష్ లు పేర్కొన్నారు. మంగళవారం సిపిఐ, సిపిఎం, ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో తోట్లపల్లి మహా గురుకులంను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభంలో ఎంతో అట్టహాసంగా ప్రారంభం చేసిన మహా గురుకులం విద్యా సంవత్సరం పూర్తవుతున్న కూడా అక్కడ ఉంటున్న విద్యార్థులకు ఎలాంటి వసతులు కల్పించకుండా వారి సమస్యలు పరిష్కరించకుండా జిల్లా డిసిఒ మరియు అక్కడ పనిచేస్తున్న ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థులు సమస్యలను గాలికి వదలారని వారు పేర్కొన్నారు. దాదాపు సంవత్సరం కావస్తున్న విద్యార్థుల మౌలిక వసతులైన త్రాగడానికి సరైన నీటి సదుపాయం లేకుండా అదే విధంగా స్నానం చేయడానికి నీరు మరియు మరుగుదొడ్లు అపరిశుభ్రంగా మరుగుదొడ్లల్లోకి నీరు సరఫరా ఆగిపోయిన విద్యార్థుల బాగోగులు చూడాల్సిన ప్రిన్సిపల్ కనీసం విద్యార్థుల మౌలిక వసతులపై చర్యలు తీసుకోకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఎవరైనా విద్యార్థుల తల్లిదండ్రులు వారి సమస్యలు చెప్పడానికి వెళ్తే నన్ను ఇక్కడి నుంచి బదిలీ చేయండి అంటూ సమస్యలను పక్కదారి పట్టిస్తున్నాడు. విద్యార్థులకు ఇవ్వాల్సిన మెనూలో అవకతవకలు చేస్తూ వార్డన్ మరియు ప్రిన్సిపల్ విద్యార్థుల కడుపు కొడుతున్నారని వారు పేర్కొన్నారు. విద్యార్థులకు వారంలో రెండుసార్లు చికెన్ ఇవ్వాల్సి వస్తే ఒక్కో విద్యార్థికి 360 గ్రాములు వారంలో రెండు సార్లు ఇవ్వాలి కేవలం ఒక విద్యార్థికి 120 గ్రాములు చికెన్ ఇస్తూ మిగిలిన 40 గ్రాములు విద్యార్థుల సొమ్మును అప్పనంగా స్వాహా చేస్తున్నారని వారు పేర్కొన్నారు. విద్యార్థులకు డైనింగ్ హాల్ చుట్టూ అపరిశుభ్రంగా ఉంది. విద్యార్థులు హాస్టల్ నుంచి స్కూలుకు పోయే దారిలో మధ్యలో చెక్ డ్యామ్ వాగు పెద్దగా ఉండడంతో విద్యార్థులు కిందపడి గాయాలపాయలవుతున్న కూడా ప్రిన్సిపాల్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అక్కడ విద్యార్థుల పరిస్థితిని పట్టించుకునే నాథుడే లేడని వారు ఆరోపించారు. ఉన్నఫలంగా పాత గురుకులంలో ఉన్న విద్యార్థులను మహా గురుకులంలోకి తరలించడంతో సరైన సిబ్బంది, వర్కర్లు కొరతతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలో ఉన్న పాత గురుకులాన్ని రాబోయే విద్యా సంవత్సరంలో యధావిధిగా కొనసాగించి మహా గురుకులంకి కొత్త అడ్మిషన్లు చేర్చుకొని స్కూలును అభివృద్ధి చేయాలని వారు పేర్కొన్నారు. పాత గురుకుల పాఠశాల సిబ్బంది క్వార్టర్స్ లో ఉంటూ అక్కడ ఉన్నటువంటి కరెంటు వైర్లు ట్యూబులు ఫ్యాన్లు లాంటివి అమ్ముకోవడం వారి ఇళ్లకు తీసుకువెళ్లడం జరుగుతుందని ఆరోపణలు వస్తున్నాయి. వీటిపైన తక్షణమే డిసిఓ గారు పరిశీలించి ఈ విధంగా పాల్పడిన సిబ్బందిపై చర్యలు తీసుకొని విధుల నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. తోట్లపల్లి మహా గురుకులంలో నాకు ఇబ్బందిగా ఉంది అన్నటువంటి ప్రిన్సిపాల్ ను బదిలీ చేసి కొత్త ప్రిన్సిపల్ ను ఇక్కడ కేటాయించి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల, రాజకీయ పార్టీలుగా ఉద్యమాలకు శ్రీకారం చెబుతామని వారు హెచ్చరించారు.

## పాతపట్నం నియోజకవర్గం మెలియాపుట్టి మండల కేంద్రంలో ప్రధానమంత్రి ఎస్సీ ,ఎస్టీ సూర్యఘర్ ఉచిత సోలార్ విద్యుత్ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే......



**మెలియాపుట్టి (ప్రతినిది) ప్రజా జ్యోతి ఏప్రిల్ 14** పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి నాడు ఎస్సీ,ఎస్టీ సహోదరులకు 200 యూనిట్ల మేర ఉచిత సోలార్ విద్యుత్ పథకాన్ని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని అలాగే మన పాతపట్నం నియోజకవర్గానికి 3,500 ఉచిత సోలార్ యూనిట్లు మంజూరు అయ్యాయని అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో టెక్కలి డివిజన్ ఈఈఈ నరసింహ కుమార్,పాతపట్నం ఏడీఈ ప్రసాదరావు,మెలియా పుట్టి మండల పిఎసిఎస్ అధ్యక్షులు సలాన మోహన రావు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నంబాల వెంకట రావు, పాతపట్నం ఏఎంసి చైర్మన్ ప్రతినిధి బైరసింగి దినకర రావు,అనపాన రాజశేఖర్ రెడ్డి,బూర్లె లలిత కుమారి, దుక్క శంకర్ రెడ్డి, బస్వ పరమేశ్వర రెడ్డి తోపాటు ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,అధికారులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయాలను అనుసరించాలి.

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు యర్రంశెట్టి పద్మారావు.**



**పాలకొల్లు ప్రజా జ్యోతి ప్రతినిధి కొట్టి రామం. ఏప్రియల్14.** భారత రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ ఆ మహనీయుడు చూపిన బాటలో నడవాలని జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు యర్రంశెట్టి పద్మారావు అన్నారు. పోడూరు మండలం వేడంగి మట్టపర్రు గ్రామాలలో మంగళవారం జరిగిన డాక్టర్ బాబా సాహిబ్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మట్టపర్రు మాజీ సర్పంచ్ లు దొమ్మేటి శ్రీనివాస్ గోగులమండ రాంజీ అంబేద్కర్ స్థానిక పెద్దలు గొల్ల రాజు రావి ప్రతాప్ కుమార్ తదితరులు అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి ఆర్ అబేధ్కర్ 135 వ జయంతి వేడుకలు.

**టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలు కల్లూరి శకుంతలమ్మ.**



**ఆళ్లగడ్డ ఎప్రిల్ = 14 ప్రజాజ్యోతి ప్రతినిది** ఆళ్లగడ్డ నియోజకవర్గం సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు కల్లూరి శకుంతలమ్మ శేష ఓబులరెడ్డి మరియు నీటి సంఘం వైస్ చైర్మన్ చింతకుంట్ల బూసిరెడ్డి ఇతర ప్రముఖుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కల్లూరి శకుంతలమ్మ మాట్లాడుతూ భారతరత్న నవభారత రాజ్యాంగ నిర్మాత అపర మేధావి భారత దేశ తొలి న్యాయశాఖ మంత్రివర్యులు బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క స్ఫూర్తి చైతన్యం క్రమశిక్షణ యువత అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి ఆర్ అబేధ్కర్ 135 వ జయంతి వేడుకలు



**ఆళ్లగడ్డ ఎప్రిల్ = 14 ప్రజాజ్యోతి ప్రతినిది** ఆళ్లగడ్డ పట్టణంలో భారత రాజ్యాంగం రూపశిల్పి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి జయంతిని దేశవ్యాప్తంగా సమానత్వ దినోత్సవం గా నిర్వహిస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా మరియు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మాజీ సహా అధ్యక్షులు రాష్ట్ర కౌన్సిలర్ మరియు పెద్ద బోధనం ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బి శ్రీనివాసులు ఆళ్లగడ్డ టౌన్లోని నాలుగు రోడ్ల కూడలిక వద్ద కోయిలకుంట రోడ్డు వైపు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అర్పించి ఘనమైన నివాళి అర్పించారు ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గ యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ భారతదేశంలో కుల వ్యవస్థ నిర్మూలనకు సామాజిక అసమాన తలపై అంటూ రానితనంపై పోరాటం చేసిన గొప్ప సామాజిక విప్లవ సంస్కర్త మరియు భారత రాజ్యాంగ ముసాదాయ కమిటీ చైర్మన్ గా అంబేద్కర్ గారు స్వతంత్ర భారతదేశనికి అతి పెద్ద లిఖిత భారత రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు విద్యావేత్తగా, ఆర్థిక నిపుణుడుగా న్యాయశాఖ మంత్రిగా రాజనీతిజ్ఞుడిగా భారత రాజ్యాంగ ప్రదాతగా భారతీయుల గుండెల్లో చిరస్మయుడుగా నిలిచిపోయాడు వారు రాజ్యాంగంలో పొందుపరిచిన న్యాయం స్వేచ్ఛ సమానత్వం, హక్కులు, అందించిన గొప్ప మహనీయుడు వారి ఆశయాలకు ఆదర్శాలు ఆచరణ దిశగా జరిగినప్పుడే వారికి ఇచ్చిన ఘనమైన నివాళి

## ఘనంగా డాక్టర్ బి ఆర్ అబేధ్కర్ 135 వ జయంతి వేడుకలు



**ఆళ్లగడ్డ ఎప్రిల్ = 14 ప్రజాజ్యోతి ప్రతినిది** ఆళ్లగడ్డ పట్టణంలో భారత రాజ్యాంగం రూపశిల్పి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి జయంతిని దేశవ్యాప్తంగా సమానత్వ దినోత్సవం గా నిర్వహిస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా మరియు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మాజీ సహా అధ్యక్షులు రాష్ట్ర కౌన్సిలర్ మరియు పెద్ద బోధనం ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బి శ్రీనివాసులు ఆళ్లగడ్డ టౌన్లోని నాలుగు రోడ్ల కూడలిక వద్ద కోయిలకుంట రోడ్డు వైపు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అర్పించి ఘనమైన నివాళి అర్పించారు ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గ యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ భారతదేశంలో కుల వ్యవస్థ నిర్మూలనకు సామాజిక అసమాన తలపై అంటూ రానితనంపై పోరాటం చేసిన గొప్ప సామాజిక విప్లవ సంస్కర్త మరియు భారత రాజ్యాంగ ముసాదాయ కమిటీ చైర్మన్ గా అంబేద్కర్ గారు స్వతంత్ర భారతదేశనికి అతి పెద్ద లిఖిత భారత రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు విద్యావేత్తగా, ఆర్థిక నిపుణుడుగా న్యాయశాఖ మంత్రిగా రాజనీతిజ్ఞుడిగా భారత రాజ్యాంగ ప్రదాతగా భారతీయుల గుండెల్లో చిరస్మయుడుగా నిలిచిపోయాడు వారు రాజ్యాంగంలో పొందుపరిచిన న్యాయం స్వేచ్ఛ సమానత్వం, హక్కులు, అందించిన గొప్ప మహనీయుడు వారి ఆశయాలకు ఆదర్శాలు ఆచరణ దిశగా జరిగినప్పుడే వారికి ఇచ్చిన ఘనమైన నివాళి

# మరణించిన బైరెడ్డి పి ఏ రాజేష్ నాయుడు కుటుంబానికి అండాగ ఉంటాము ఎం పి బైరెడ్డి శభరి

**నంద్యాల ఎప్రిల్ = 14 ప్రజాజ్యోతి** రాజేష్ నాయుడు కుటుంబానికి అండగా ఉంటాం కుటుంబ సభ్యున్ని కోల్పోయాం అని కన్నీళ్లు పెట్టిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి. ఈ రోడ్డు ప్రమాదంలో నమ్మకస్తుడిని కోల్పోయాం అన్న భాధగా ఉంది.

**మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.**

మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖరరెడ్డి పి ఏ గా గత 20 ఏళ్లుగా ఉంటున్న రాజేష్ నాయుడు (39) సోమవారం అర్థరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో బైరెడ్డి రాజశేఖరరెడ్డి డ్రైవర్ బ్రహ్మంకు తీవ్ర గాయాలు కాగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బైరెడ్డి పి ఏ రాజేష్ నాయుడు, బైరెడ్డి డ్రైవర్ బ్రహ్మంలు సోమవారం మోటార్ బైక్ పై రాజేష్ నాయుడు అమ్మమ్మ (అవ్వ గారి ఊరు) గూడూరు గ్రామం లోని జాతరకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో సోమవారం రాత్రి 11.20 గంటల సమయంలో కె. నాగలాపురం గ్రామంలోని స్పీడ్ బ్రేకర్ వద్ద మోటారు బైక్ స్లో చేయడం, అప్పటికే వెనుక లోడ్ తో కర్నూలు వైపు వస్తున్న లారీ వేగంగా వచ్చి మోటారు బైక్ ను ఢీ కొట్టడం వల్ల ఇద్దరు క్రింద పడారు బ్రహ్మం ఒక వైపు క్రింద పడగా, రాజేష్ నాయుడు లారీ క్రింద పడడం వల్ల అక్కడికక్కడే మృతి చెందారు. సి. బెళగల్ మండలం బురాన్ దొడ్డి గ్రామానికి చెందిన రాజేష్ నాయుడు పాత్రికేయుడుగా పనిచేస్తూ బైరెడ్డి రాజశేఖరరెడ్డి కి నమ్మకస్తుడిగా మారి, విలేకరి వృత్తి మానుకొని బైరెడ్డి పి ఏ గా ఉంటున్నారు. రోడ్డు ప్రమాదం తెలుసుకున్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తీవ్ర ఆందోళనకు గురై ఉటా ఉటినా ఢిల్లీ నుంచి వచ్చి మంగళవారం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందిన రాజేష్ నాయుడు భార్య, ఇద్దరు పిల్లలను అతుక్కొని కన్నీళ్లు పెట్టి మీకు తమ కుటుంబం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ



డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మా కుటుంబం తో కలిసి ప్రయాణిస్తూ, నాన్నకు నాకు చేదోడువాదోడుగా ఉంటున్న రాజేష్ నాయుడు రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మనలను విడిచి వెళ్లిపోయారన్న వార్త నన్నెంతో కలచివేసిందని, ఈ లోటు మాటల్లో చెప్పలేనిదని, ఇది నా కుటుంబ సభ్యుడిని కోల్పోయినట్లే ఉందని, ఆయన లోటు ఎప్పటికీ భర్తీ కాలేనిదని, దేవుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ... వారి కుటుంబానికి ఈ దుఃఖాన్ని తట్టుకునే ధైర్యం ఇవ్వాలని కోరుకుంటున్నానన్నారు.

**మంచి నమ్మకస్తుడిని పోయారు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.**

గత 20 ఏళ్లుగా తనకు పి ఏ గా పనిచేస్తూ తన కుటుంబ సభ్యుల్లో ఒకరిగా మంచిగా, అత్యంత నమ్మకంగా రాజేష్ నాయుడు ఉండేవారని, నాయుడు మరణం ఎంతో భాధేస్తోందని, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారని, వారిని తాము ఆధుకుంటా మని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖరరెడ్డి భరోసా ఇచ్చారు. రాత్రి వేళల్లో బైక్ ప్రయాణం మంచిది కాదని తాను పదే పదే చెప్పేవారమని, తనను, తన కుటుంబాన్ని ఈ ప్రమాద సంఘటన తీవ్ర కలిసి వేసిందన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త బైరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, మృతుడు రాజేష్ నాయుడు సమీప బంధువు, కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు కూడా ఆసుపత్రి వద్ద నాయుడు పార్థివదేహానికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి వెంట వెళ్లి నివాళు లు అర్పించారు.

# అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే దేశానికి దిక్సూచి

**డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవ సభలో దళిత నేతలు ఉద్ఘాటన**




**ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి )** ప్రపంచ మేధావి, దళిత, బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే దేశానికి దిక్సూచి అని అయితే నేటి పాలకులు రాజ్యాంగాన్ని అమలు చేయకుండా ఉల్లంఘిస్తూ బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని, దళితులు క్రైస్తవ మతంలోకి మారితే ఎస్సీ హోదా రద్దు అని గౌరవ సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం సరికాదని ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం దళిత,క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించేలా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి కన్వీనర్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కె.వి.పి.యస్) కర్నూలు జిల్లా అధ్యక్షులు యస్.దేవ సహాయం,జయంతి ఉత్సవ కోర్ కమిటి సభ్యులు ఎల్.ఐ.సి. పరిగెల భాస్కర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న, దళిత రచయితల సంఘం (ద.ర.సం) వ్యవస్థాపక అధ్యక్షులు ఆరెకంటి భాస్కర్ లు డిమాండ్ చేశారు. మంగళవారం ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణంలో జయంతి ఉత్సవ కమిటి చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ఎస్సీ బేడ, బుడగ జంగాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎర్రకోట సంకుల మహాలింగప్ప బుడగ జంగం అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135 జయంతోత్సవ సభ వేలాది మందితో ఘనంగా జరిగింది. ఈ సభకు ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ (ఏఐసిసి) రాష్ట్ర కార్యదర్శి, ప్రముఖ సామాజికవేత్త డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు విశిష్ట అతిథిగా హాజరై డిమాండ్ల సాధనకు సంఘీభావం తెలియజేసి ప్రసంగించారు. ఈ సభలో వక్తలు ఆలోచన పూర్వకంగా, ఆవేశ పూర్వకంగా కూడిన ప్రసంగాలతో సభ మారు మోగింది. ముందుగా పట్టణంలోని ఎం.బి.చర్చి నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ఎత్తున నీలి ర్యాలీ నిర్వహించారు. ఊరేగింపులో వందల సంఖ్యలో డప్పులతో దరువు వేయడంతో ఎమ్మిగనూరు పట్టణం డప్పుల మోతలతో దద్దరిల్లిపోయింది. అడుగడుగునా దళిత, గిరిజనులు బాణాసంచా పేలుస్తూ యువకులు చేసిన కర్ర సాము విన్యాసాలు పట్టణ ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అంబేద్కర్ సర్కిల్ కు చేరుకొని 9 అడుగుల నిలువెత్తు కాంస్య విగ్రహానికి గజమాలతో ఘన నివాళులర్పించారు. సభలో ప్రముఖ కళాకారులు వర్కూరు గ్రామానికి చెందిన కత్తి రంగన్న, డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు గోనెగండ్ల కరుణాకర్ ల ఆధ్వర్యంలో పాడిన పాటలు సభికులను ఆకట్టుకోవడం విశేషం. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మేకలుగా ఉన్నంతకాలం నిమ్న జాతులను బలిస్తూనే ఉంటారని హక్కుల సాధన కోసం, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పరిరక్షణ కోసం దళిత,గిరిజనులు సింహాలై గర్జించాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల లో భాగమైన మత స్వాతంత్ర్యపు హక్కు ఆర్టికల్ 25-28 ప్రకారం భారతదేశ పౌరుడు ఎవరి ఇష్టానుసారం వారు ఏ మతాన్ని అయినా అనుసరించే, ఆచరించే, ప్రచారం చేసుకునే హక్కు కల్పించిందన్నారు. మత స్వేచ్ఛను కుల హక్కులతో అనుసంధానం చేసి బంధించడం సరికాదని దుయ్య బట్టారు. దళిత, గిరిజనులు మతం మారినంత మాత్రాన సామాజికంగా ఎదుర్కొనే వివక్ష, అంటరానితనం పూర్తిగా తొలగి పోలేదని ఆవేదన చెందారు. దళిత, క్రైస్తవులపై సుప్రీంకోర్టు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మత స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం వంటి రాజ్యాంగం విలువలపై ప్రభావం చూపే అంశంగా మారిందని పేర్కొన్నారు. కేంద్రం జోక్యం చేసుకొని సుప్రీం తీర్పు పునః సమీక్షించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళిత, క్రైస్తవుల స్థితిగతులపై కేంద్ర ప్రభుత్వం నియమించిన భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కె.జి. బాలకృష్ణణ్ నేతృత్వంలోనే త్రిసభ్య కమిషన్ నివేదికను బహిర్గతపరిచాలని డిమాండ్ చేశారు.ఎస్సీ 59 ఉప కులాలలో ఒకరైన బేడ,బుడగ జంగాలకు విద్య,ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అడ్డుగా ఉన్న జీవో 144 ను తక్షణమే రద్దు పరచి వారికి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసి వారి జీవితాలలో వెలుగులు నింపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన లోకూర్ జాతీయ కమిషన్, జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్, జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్, మోతిలాల్ బి నాయక్ ఏక సభ్య కమిషన్ , రిటైర్డ్ ఐఏఎస్ జెసి శర్మ, ఎస్సీ వర్గీకరణ పై నియమించిన రిటైర్డ్ ఐఏఎస్ రాజీవ్ రంజాన్ మిశ్రా కమిటి లు ఎస్సీ బేడ బుడగజంగాలు రాయలసీమ జిల్లాలలో ఉన్నారని ప్రభుత్వాలకు నివేదికలు సమర్పిస్తున్నప్పటికీ బేడ, బుడగ జంగాల పట్ల అలసత్వం ఎందుకు ప్రదర్శిస్తున్నారు అర్థం కావడం లేదని ఆవేదన చెందారు. బేడ, బుడగ జంగాలకు తీరని అన్యాయం జరిగితే గల్లి నుంచి ఢిల్లీ దాకా పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి వైస్ చైర్మన్ లు యం. సురేష్ వరప్రసాద్, మాల రాజా రమేష్,సభ్యులు రుద్రాక్షల పెద్దయ్య,టీచర్ ఎరుకల కృష్ణ, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి యస్.రాజు, రోజా ఆర్ట్స్ ఉసేని,కనకవీడు రాజు, బుడగ జంగం సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రాక్షల దస్తగిరి, ఆం.ప్ర.వృత్తి చర్మకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుమాల అంతోని, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజహళ్లి మహదేవ్ మాదిగ, ఆం.ప్ర. డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కరుణాకర్, కెవిపిఎస్ ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు సో గనూరు సప్పోగు తిమ్మన్న, సీనియర్ దళిత నాయకులు గుడికల్ స్వామి దాస్, ముగతి నరసన్న, హాలహర్వి దుబ్బన్న, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మిక నాయకులు అల్వాల నాగరాజు, దళిత చర్మకారుల సంఘం నాయకులు సుమాల రాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ హాలహర్వి దావీదు, బేడ బుడగ జంగాల జిల్లా నాయకులు రుద్రాక్షల బజారి, ఆర్ అండ్ బి సూపర్ వైజర్ ప్రభు కుమార్, మాల దాసరి ఉద్యోగుల సంఘం నాయకులు యం.డి.శ్రీనివాసులు, సి.బెళ గల్ ఏ.పి.ఓ. జి.రామన్న తదితరులు పాల్గొన్నారు.

## మానవ సంబంధాలు అభివృద్ధి పరచడమే మానవతా సంస్థ ముఖ్య లక్ష్యం

**ప్రజా జ్యోతి న్యూస్, చెన్నూరు, ఏప్రిల్14** సమాజంలో మానవ సంబంధాలను మెరుగుపరచడమే ముఖ్య లక్ష్యంగా మానవతా సేవా సంస్థ పనిచేస్తుందని మండల శాఖ అధ్యక్షుడు లేవాకు వెంకటసుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక శివాజీ కూడలి నందు మానవత సేవా సంస్థ డైరీ పరిష్కరించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మనిషి సాటి మనిషిపై మానవత్వం చూపించాలని అన్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ యొక్క డైరీలో సేవా సంస్థకు సంబంధించిన సమాచారం ఉంటుందని జిల్లాలోని జిల్లాలోని మండలాలకు సంబంధించిన సమాచారం ఉంటుందని అన్నారు. అలాగే గ్రామాల్లో ఏదైనా అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా సేవా సంస్థ పాల్గొని అభివృద్ధి చేయడంతో పాటు, పేదలకు సేవ చేయడంతో పాటు మెరుగైన ఫలితాలు సాధించే విద్యార్థులకు బహుమతులు అందించిన కూడా ముందుంటుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా ప్రచార కమిటీ డైరెక్టర్ జీవన్ భాస్కర్ రెడ్డి, ఐ శివారెడ్డి. శ్రీనివాస్ రెడ్డి ,తుంగ చంద్ర యాదవ్. పెదబల్లి. ప్రతాప్ రెడ్డి ,డీలర్ శ్రీనివాస్ రెడ్డి, అల్లి శ్రీరామమూర్తి. బెస్త సంఘం రాష్ట్ర డైరెక్టర్ మల్లెల సుబ్బయ్య, కొండపేట పవన్ కుమార్ రెడ్డి సుధాకర్ రెడ్డి . పాలకొండ రెడ్డి, ముకుంద రంగయ్య, చంద్ర,, చెన్నయ్య, మాజీ జెడ్పిటిసి చిన్నయ్య డాక్టర్ పిచ్చయ్య, మానవత సేవా సంస్థ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**అంబేద్కర్ కాంస్య విగ్రహం ఇస్తానని ప్రకటించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**



**గుంతకల్లు ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ప్రక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి సభకు గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వారి సోదరుడు గుంతకల్లు టిడిపి మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి హాజరయ్యారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆయన సోదరుడు నారాయణ స్వామి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గృహానికి పూలమాల వేసి ఘనంగా ఆయనకు నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఇప్పిస్తానని జయంతి సందర్భంగా తెలియజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిన్నతనం నుండే ఎంతో కష్టపడి చదివి భారత రాజ్యాంగం రచించే స్థాయికి ఎదగడం చాలా గర్వకారణం అని ఆయన చిన్నతనంలో పడిన కష్టాలను చూసి బడు గు బలహీన వర్గాలు ఎవరు ఇబ్బంది పడకూడదు అని అగ్రవర్ణాల చేతిలో నలిగిపోకూడదని ఉద్దేశంతో భారత రాజ్యాంగాన్ని రచించి అందరికీ సమాన భక్తులు కల్పించి భారతదేశానికి గర్వకారణంగా నిలిచారని అలాంటి మహనీయుని స్మరించుకోవడం మన అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలియజేశారు. కార్యక్రమంలో బిజెపి మాజీ ఎమ్మెల్యే పార్థసారథి,టిడిపి లీగల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి, డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పత్తి హిమ బిందు, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుమ్మనూరు వెంకటేశులు, జనసేన నాయకులు పూలరమణ, టిడిపి నాయకులు తలారి మస్తానప్ప, గుంతకల్లు పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు జింకల జగన్నాథ్, దశరథ రామ్, ఓ చంద్రన్న, చికెన్ జగన్ షమహదేవ్, మల్లేష్, కేఎల్ సీనా, మాజీ కౌన్సిలర్ విద్యారాణ్ణి, మైనార్టీ నాయకులు ఫజ్లు, ఆటో ఖాజా, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సి. నరసింహు లు, కొట్టాల శీను మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు అనుబంధ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బ్రేవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**గుంతకల్లు ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో ఉన్న గ్రంథాలయం నందు భారత రాజ్యాంగ నిర్మాత, నవభారత విజ్ఞాన ప్రదాత, భారతరత్న డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ గారి 135వ జయంతిని అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ అయిన జడ్జి మంజుల మరియు రూరల్ ఎస్సై బాలముని, అడ్వకేట్ నాగరాజు పాల్గొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చి, భారత రాజ్యాంగం గ్రంథాని పరిశీలించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదు, ఆయన ఒక గొప్ప శక్తి. అణగా రిన వర్గాల గొంతుకగా, అంట రానితనంపై పోరాడిన యోధు డిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారు. ఏప్రిల్ 14, 1891న మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో జన్మించిన ఆయన, చిన్నతనం నుంచే ఎన్నో అవమానాలను ఎదుర్కొన్న ప్పటికీ, విద్యే విముక్తి మార్గమ ని నమ్మారు.ప్రపంచంలోనే అతిపెద్దదైన భారత రాజ్యాం గాన్ని రచించి, దేశ ప్రజలంద రికీ సమాన హక్కులు, స్వేచ్ఛ మరియు సామాజిక న్యాయా న్ని అందించిన మహనీయు డు. కేవలం దళితుల కోసమే కాకుండా, మహిళలకు ఆస్తి హక్కు, సమాన హోదా కల్పించడం కోసం 'హిందూ కోడ్ బిల్లు' కోసం పోరాడిన గొప్ప సంస్కర్త అంబేద్కర్. కొలంబియా యూనివర్సిటీ మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి అత్యున్న త డిగ్రీలు పొందిన ఆయన, "చదువు, సమీకరించు, పోరాడు" అనే నినాదంతో యువతకు స్ఫూర్తినిచ్చారు."చరిత్రను మర్చిపోయిన వారు చరిత్రను సృష్టించలేరు" అని అంబేద్కర్ చెప్పిన మాట లను మనం ఎప్పుడూ గుర్తుం చుకోవాలి. ఆయన ఆశయా లను కేవలం విగ్రహాలకు పూల మాలలు వేయడంతో ఆపేయ కుండా, మన జీవితాల్లో ఆచరించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి. అని అన్నారు. అనంతరం రాజ్యాంగ అవగాహన పై నిర్వహించిన ర్యాలీలో ర్యాలీ కి సహకరిం చిన వాలంటీర్లకు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ అవగాహన నివేది వ్యవస్థాపకులు బ్రేవ్ లైబ్రరీ సంస్థ నిర్వాహకురాలు జింకల సరస్వతి జింకల వేణుగోపాల్ మరియు శ్రీ వెంకటేశ్వర ట్యుటోరియల్ వ్యవస్థాపకు లు రాంభూపాల్ రెడ్డి చొక్కా సునీల్ కుమార్ చంద్రశేఖర్, రామకృష్ణ, పాట్నా పాడు రామాంజనే యులు పెద్ద నాగరాజు, ప్రసాద్, ఆర్.ఎం.పి. యు రాజు, ఆనంద్ రాజు, నారాయణ, ఎం జానయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది.

# గొల్లప్రోలు లో ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి

**అంబేద్కర్ విగ్రహం కి మామిడాల సూరిబాబు పూలమాలలు.**
**అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకం.**
**కూటమి ప్రభుత్వంతోనే అంబేద్కర్ ఆశయాల సాధన సాధ్యం.**
**కులమతాలకు అతీతంగా పాలన అంబేద్కర్ మాటబిబిజనసేన బాట.**
**మామిడాల సూరిబాబు ఆధ్వర్యంలో( జై భీమ్) నినాదాలతో దద్దలిల్లిన ఎస్సీ కాలనీ....**



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) ప్రతినిధి. బోర శివారెడ్డి.** గొల్లప్రోలు లో రాజ్యాంగ నిర్మాత , భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా గొల్లప్రోలు ఎస్సీ కాలనీ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి. అంబేద్కర్ విగ్రహానికి జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాడ సూరిబాబు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాధాన్యత పై ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు. యువత అంబేద్కర్ బాటలో నడిచి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక సమానత్వం, విద్య విస్తరణ, దళితుల సాధికారత కోసం అంబేద్కర్ చేసిన పోరాటం చిరస్మరణీయమని తెలిపారు. రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన గొప్ప సంస్కృతగా ఆయనను కొనియాడారు. శిక్షించు సంఘటించు పోరాడు అనే నినాదంతో విద్య ప్రాముఖ్యతను చాటిన అంబేద్కర్ బాటలో యువత పయశీనించాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగం అందించిన హక్కులను ప్రతి పేదవాడికి చేరేలా చేయడం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదని, భారత పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిన మహానీయుడని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు, బస చిట్టిబాబు, బలిరెడ్డి గంగబాబు, మొగలి వీరబాబు, తలారి శ్రీనివాస్, దండు వీరబాబు, తలారి కామరాజు, అక్కిరెడ్డి శీను, నే మాల రమేష్, పేకేటి సుబ్రహ్మణ్యం (సుబ్బు), విను కొండ అమ్మాజీజనసేన పార్టీ వీర మహిళలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దువ్వూరు లో...జల ధార- జల హారతిపై అవగాహనా కార్యక్రమం

**దువ్వూరు, ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల కేంద్రంలో స్థానిక కార్యాలయాల సముదాయాల ఆవరణంలో జల ధార జల హారతి కార్యక్రమంలో భాగంగా దువ్వూరు చెరువు మరియు వాటి కాలువలు, తూము, కట్ట ,అలుగు, చెరువు లోనికి నీరు వచ్చే ఫీడర్ కాలువలు జల చిత్రము ద్వారా గీయించి వాటికి ఏ ఏ పనులు చేయవచ్చు అనే అంశంపై మంగళవారం ఎంపీడీవో సుబ్బారెడ్డి, నీటి పారుదల శాఖ ఏఈ రామ్మోహన్ వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జలధార కార్యక్రమం ద్వారా ప్రభుత్వం చెరువుల అభివృద్ధికి శ్రీకారం చుట్టిందన్నారు. సాగునీటి కాలువలు అభివృద్ధి చేయడం, పంటల సాగుకి నీటి ఇబ్బంది లేకుండా చేయడమే జల ధార ప్రధాన ఉద్దేశమని అన్నారు. ఇంకుడు గుంతల ద్వారా భూగర్భ జలాలను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంజీవ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో హరికృష్ణ,ఏపీ వో లక్ష్మీనారాయణ, జీవిస్డబ్లుఎస్ డిప్యూటీ ఎంపీడీవో రమణారెడ్డి,ఈసీ ఇందిర ప్రియాంక, సాంకేతిక సహాయకులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, క్షేత్ర సహాయకులు,నాయకులు ,ప్రజలు ,ఉపాధి హామీ శ్రామికులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బి ఆర్ అబేధ్కర్ 135 వ జయంతి వేడుకలు.

**టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలు కల్లూరి శకుంతలమ్మ.**



**ఆళ్లగడ్డ ఎప్రిల్ = 14 ప్రజాజ్యోతి ప్రతినిది** ఆళ్లగడ్డ నియోజకవర్గం సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు కల్లూరి శకుంతలమ్మ శేష ఓబులరెడ్డి మరియు నీటి సంఘం వైస్ చైర్మన్ చింతకుంట్ల బూసిరెడ్డి ఇతర ప్రముఖుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కల్లూరి శకుంతలమ్మ మాట్లాడుతూ భారతరత్న నవభారత రాజ్యాంగ నిర్మాత అపర మేధావి భారత దేశ తొలి న్యాయశాఖ మంత్రివర్యులు బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క స్ఫూర్తి చైతన్యం క్రమశిక్షణ యువత అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## లక్ష్మీపురంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**రాజ్యాంగ నిర్మాత సేవలు చిరస్మరణీయం**
**ఐటీడీఏ పీఓ శుభం నోక్వాల్**
**కార్యక్రమంలో పాల్గొన్న సీఐ కన్నపరాజు, ఎంపీడీవో విజయ దత్, ఎస్సై అప్పలరాజు**



**ఎటపాక, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చింతూరు ఐటీడీఏ పీఓ శుభం నోక్వాల్ పిలుపునిచ్చారు. మంగళవారం ఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామంలో లక్ష్మీపురం యూత్ మరియు అంబేద్కర్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీఓ శుభం నోక్వాల్, ఎంపీడీవో విజయ దత్ , సీఐ కన్నపరాజు, ఎస్సై అప్పలరాజు ముఖ్య అతిథులుగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీఓ శుభం నోక్వాల్ మాట్లాడుతూ 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్రలో జన్మించిన అంబేద్కర్ భారత చరిత్రలో గొప్ప సంఘ సంస్కర్తగా నిలిచిపోయారని కొనియాడారు. రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షుడిగా ఆయన అందించిన సేవలు అనన్యసామాన్యమని, అందుకే దేశం ఆయనను "భారత రాజ్యాంగ పితామహుడు"గా గౌరవిస్తోందని తెలిపారు. 1990లో ఆయనకు లభించిన భారతరత్న పురస్కారం ఆయన మేధస్సుకు నిదర్శనమని పేర్కొన్నారు. నేటి తరం పిల్లలకు అంబేద్కర్ చరిత్రను, ఆయన సాధించిన విజయాలను వివరించడం అందరి బాధ్యత అని అన్నారు.అనంతరం ఎటపాక సీఐ ఎం. కన్నపరాజు, ఎంపీడీవో విజయ దత్, ఎస్సై అప్పలరాజు మాట్లాడుతూ ప్రతి పౌరుడు రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకుంటూనే బాధ్యతగా మెలగాలని సూచించారు. సమాజ సేవా దృక్పథంతో యువత ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో గ్రామస్తులు కణితి మధు, ఉండేటి మోహన్ రావు, పనితి భూపతిరావు, పనితి ప్రదీప్, పనితి విజయ్, కొట్టే రవీంద్ర, తోట మల్ల వెంకటేష్, ఉండేటి వెంకన్న, ఉండేటి రాంబాబు, కట్ట వెంకటరమణ, తలారి కాంతారావు పాల్గొన్నారు. మహిళలు వరద గంగాభవాని, తలారి మరియమ్మ, నక్క సరస్వతి తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


## మీభద్రత!..మాబాధ్యత!..

**ఎస్సై ఎస్.కె సాధిక్!..**




**వి.ఆర్.పురం,ఏప్రిల్14(ప్రజాజ్యోతిప్రతినిధి)**మీభద్రత, మాభాద్యతగా భావించి, గోదావరి, శబరి వంతెనవద్ద ప్రమాదాలకు,చెక్ పెట్టేందుకు ఒకఅద్భుతమైన,ఆలోచనతో వినూత్నమైన ప్రచారం నిర్వహిస్తున్నామని ఎస్సై ఎస్.కె సాధిక్,వివరించారు.మంగళవారం ఎస్సై ఎస్.కె సాధిక్ మాట్లాడుతూ నదీపరీవాహక ప్రాంతమైన గోదావరి శబరి వంతెనవద్దస్నానాలకుదిగి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు.అత్యుత్సాహానికి వెళ్ళొద్దని,చెప్పారు. స్నానాలు ఈత కొట్టడం,పైఅధికారులు ఆదేశానుసారం నిషేధించామని వివరించారు. ఎవ్వరైనా! ఆదేశాలను అతిక్రమిస్తే సహించేదిలేదని స్పష్టంచేశారు. ఈ వినూత్న కార్యక్రమానికి సహకరించాలని కోరారు.ఈ ఫ్లెక్స్ఏర్పాటు కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## పోరుమామిళ్లలో ఘనంగా అంబేద్కర్ జయంతి నివాళులర్పించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిశెట్టి సుప్రజ..



**పోరుమామిళ్ల అర్బన్ ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి ప్రతినిధి)** అంబేద్కర్ జయంతి సందర్భంగా పోరుమామిళ్లలో మూడు రోడ్ల కూడలిలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్... నారి సెట్టి సుప్రజ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అంబేద్కర్ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహానేత అని కొనియాడారు. సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన సేవలు ఎప్పటికీ స్మరణీయమని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రామసుబ్బారెడ్డి , జనరల్ సెక్రటరీ ఉట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ అంబేద్కర్ సేవలు ప్రపంచానికే ఆదర్శం అని కొనియాడారు .మండల బిజెపి నాయకులు దుల్ల శ్రీనివాస్ రెడ్డి పోకల బ్రహ్మయ్య మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు రమణయ్య నాగేంద్ర యువ నాయకుడు రాళ్ళపల్లి సాయి ఓబీసీ జిల్లా కార్యదర్శి టెంకాయల గురయ్యా ,కిసాన్ మోర్చా వంకదారి జయరాం పోటులురయ్య ,భరత్ ,చెన్నయ్య ,నాగరాజు ,సిద్దయ్య ,రామస్వామి జిల్లా కార్యదర్శి నాయకుడు రమణాచారి జనసేన నాయకులు రమణయ్య పాల్గొన్నారు.

# విగ్రహా ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్.





**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-**యం. నరేష్.పాతపట్నం మండలం, పాసి గంగుపేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహా విష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్ చదువుల రారాజు అంబేద్కర్ ని కొనియాడిన ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నం మండలం,పాసి గంగుపేట గ్రామంలో మాజీ ఏజీపీ గేదెల సూర్యం మాజీ సర్పంచ్ వెంకటలక్ష్మి దంపతులు ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు, అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ శ్రీ మామిడి గోవిందరావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువుల రారాజు అంబేద్కర్ ని కొనియాడారు అలాగే విగ్రహాన్ని ఏర్పాటు చేసిన సూర్యం దంపతులను అభినందిస్తూ ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు బండి రవివర్మ,వైస్ ఎంపీపీ గంగు శోభారాణి,మాజీ ఎంపిటిసి చిన్నాల విశ్వనాథం,బాడాన రాజరత్నం,మాజీ సర్పంచ్ ప్రతినిధులు బోను గిరి,ఇప్పిలి ధనుంజయరావు,బండి ప్రసన్న కుమార్,మిత్తన ప్రసాద రావు,కాళ్ళ కృష్ణారావు,లండ తాతబాబు చెంచల రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు

## లాయర్ జీవరత్నం మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే ఎంజీఆర్.





**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-**యం. నరేష్ పాతపట్నం నియోజక వర్గ కేంద్రం కు చెందిన సీనియర్ న్యాయవాది లింగాల జీవరత్నం మృతికి సంతాపం తెలిపిన పాతపట్నం నియోజక వర్గం శాసనసభ్యులు అసెంబ్లీ ప్రైవిలేజ్ కమిటీ మెంబెర్ మామిడి గోవిందరావు ,సీనియర్ న్యాయవాదిగా జీవరత్నం చేసిన సేవలను కొనియాడుతూ అతని కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.

## నేచురల్ ఫామింగ్ ఆధ్వర్యంలో!.. ప్రకృతి సాగులో మెలుకవలు!..



**వి.ఆర్.పురం,ఏప్రిల్14(ప్రజాజ్యోతి ప్రతినిధి)** వరరామచంద్రాపురం, మండలం మొద్దులగూడెం గ్రామంలో ఏ.ఎస్.డి.ఎస్, ఏ.పి.సి.ఎన్. ఎఫ్,ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫామింగ్ ఆధ్వర్యంలో రైతులకు,వి.ఓ, సభ్యులకు ప్రకృతి వ్యవసాయంలో భాగంగా సీడ్ బాల్స్(విత్తనగుళికలు) తయారీ చేసేప్రక్రియను రైతులతో చేయించటం జరిగిందని, యూనిట్ ఇన్చార్జ్ వి.ఆర్. బాబు,వివరించారు.మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పి.ఎం,డి.ఎస్, విత్తనాలు లోకల్ గారైతులనుంచి సేకరించాలని నిర్ణయంతీసుకోవడం జరిగిందని చెప్పారు.ప్రతిరైతు పి.ఎం.డి.ఎస్, విత్తనాలను 18 రకాలు12 కేజీల చొప్పున విత్తుకోవడానికి అంగీకరించారని చెప్పటం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో డి.ఎం.ఎం.టి బురక మారయ్య,టి.సి.ఆర్.పి,కూర స్వప్న,వి.ఓ,అధ్యక్షులు మడకం జయ,కోశాధికారి సోడే అధిలక్ష్మి,ఏ.ఎస్.డి.ఎస్, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ నెరుపటి రవి,ఏ.ఎస్.డి.ఎస్, క్లస్టర్ కోఆర్డినేటర్ సౌజన్య,వి.ఓ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఎమ్మిగనూరు బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించాయి. ఈ కార్యక్రమాల్లో బి.ఎస్.పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ మరియు కర్నూలు జిల్లా అధ్యక్షులు గుదిపి సామేలు ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంచాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దళితులు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సేవా కార్యక్రమం లోని భాగంగా ఎమ్మిగనూరు నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల నందు చికిత్స పొందుతున్న రోగులను నాయకులు పరామర్శించి. ఈ సందర్భంగా రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేసి తమ ఉదారతను చాటుకున్నారు. పార్టీ సందేశం గూర్చి మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారం ద్వారానే బాబాసాహెబ్ కన్న కలలు సాకారమవుతాయని, ఇందుకోసం బీఎస్పీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో బలోపేతం కావాలని జిల్లా అధ్యక్షులు గుదిపి సామేలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గం అధ్యక్షులు ఆంద్రీ బంగారప్ప, ఆర్.నాగన్న, బివిఎఫ్ చంద్ర, చిన్న ప్రశాంత్, లక్ష్మన్న, బాలు, చంద్ర శేఖర్, మాలపల్లి సుధా, పల్లెపాడు వెంకోబా, రత్నం, నాగరాజు, బుదూరు రంగయ్య, జాలవాడి స్వామి దాసు, ఎం ఏసన్న, ఎం ఈరన్న, జైపాల్, రంగన్న, రారాజు, సుధాకర్, రవి, తాయన్న, పి బాబు, కంబాలదీన్నె శాంతరాజు, మరియు నియోజకవర్గ కన్వీనర్లు, మండల అధ్యక్షులు, అనుబంధ విభాగాల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వి.ఆర్.పురంలో!..అబ్దుల్ కలాంస్కూల్లో!..గ్రాడ్యుయేషన్ డే!..







**వి.ఆర్.పురం,ఏప్రిల్14(ప్రజాజ్యోతి ప్రతినిధి)**అబ్దుల్ కలాంస్కూల్ లో, వరరామచంద్రాపురం మారుమూలగిరిజన ప్రాంతంలోని విద్యార్థులకు,కార్పొరేట్ విద్యా సంస్థలస్థాయిలో విద్యను అందించటమే కాకుండా ఆస్థాయిలో విద్యార్థులను ప్రోత్సహించాలని ప్రశంసించాలని వుద్దేశించి,"గ్రాడ్యుయేషన్ డే"ను ఈనెల15-04-2026న,బుధవారం నిర్వహిస్తున్నామని స్కూల్ కరస్పాండెంట్, ఎండి సాదత్,ఒక ప్రకటనలో తెలిపారు మంగళవారం, ఆయన మాట్లాడుతూ,అనునిత్యం కొత్తదనాన్ని ఈ ప్రాంత విద్యార్థులకు అందించడం!మా విద్యా సంస్థలక్ష్యం మని తెలిపారు. విద్యార్థుల, తల్లిదండ్రులు ఉపాధ్యాయులమధ్య కమ్యూనికేషన్,తో విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, చరిత్రలోచిరస్థాయిగా నిలిచిఉండే అద్భుతమైన విద్యాబోధన క్రమశిక్షణకు కేరాఫ్ అబ్దుల్ కలాం,స్కూల్ అని ఆయన చెప్పారు.వరరామచంద్రాపురం మండలకేంద్రంలో అబ్దుల్ కలాం, స్కూల్లో, విద్యాబోధనలో ప్రత్యేక శైలి కలిగిఉంటుందని నర్సరీ నుండి,ఎల్.కె.జీ, యు.కె.జీ,ఫస్టు క్లాస్,సెకెండ్ క్లాస్ థర్డ్ క్లాస్,ఫోర్త్ క్లాస్,ఫిఫ్త్ క్లాస్,శిక్సు క్లాస్,ప్రత్యేక శిక్షణాతరగతులు నిర్వహించి చిన్నపిల్లలకు అర్థమయ్యేరీతిలో బోధనచేస్తూ, వివిధరూపాల్లో ఆకర్షణీయంగా ఆటలతో పాటలతో,విద్యాబోధన చేస్తూ భావితరాలకు మార్గదర్శకులుగా విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దే అద్భుతమైన స్కూల్,అబ్దుల్ కలాంస్కూల్,ప్రిన్సిపాల్ రామలక్ష్మి, ప్రతీవిద్యార్థినీ విద్యార్థులపట్ల ప్రత్యేక శ్రద్ధతీసుకోని ఇంగ్లీష్. మాట్లాడే విధానంలో శిక్షణఇస్తూ అద్భుతమైన ప్రతిభ కనబరుస్తూ ప్రిన్సిపాల్ రామలక్ష్మి,పెర్ఫార్మన్స్ అద్భుతమనే చెప్పాలి. తెలుగు భాషామాధుర్యాన్ని కాపాడుతూనే! ఆధునికపోకడలను అందిపుచ్చుకోవడంలో అద్భుత ప్రతిభకలిగిన ఉపాద్యాయులు ఈఅబ్దుల్ కలాం స్కూల్లో ఉన్నారని వివరించారు. ప్రతీ విద్యార్థిపై దృష్టి సారించి,వారి ప్రతిభనుగుర్తించి వెలికితీసేందుకు తమఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు. బుధవారం గ్రాడ్యుయేషన్ డే జయప్రదంచేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## డా. బి.ఆర్.అంబేద్కర్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

**అత్యంత వైభవంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు**

**పార్టీలకు అతీతంగా ఐక్యత చాటిన నాయకులు,ప్రజలు**





**హోళగుంద, ఏప్రిల్ 14,ప్రజా జ్యోతి న్యూస్ –** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, దళిత సంఘాల ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా, అత్యంత వైభవంగా నిర్వహించారు.అంబేద్కర్ గారి ఆశయాలను స్మరిస్తూ సమానత్వం, సామాజిక న్యాయం మరియు విద్య యొక్క ప్రాముఖ్యతపై నాయకులు చేసిన ప్రసంగాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈబిజి గోవింద్ గౌడ్, యువ నాయకుడు రాజేంద్ర గౌడ్ హాజరై, అంబేద్కర్ గారి జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటాన్ని గ్రామ పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులకు ప్రత్యేకంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ముల్లా మయస్సర అంజుమ్ ప్రథమ బహుమతిగా ?5,000/- నగదును ఈబిజి గోవింద్ గౌడ్ గారి చేతుల మీదుగా అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేంచప్ప, డివిజన్ అధ్యక్షుడు పంచగుండిగ వెంకటేష్, ఎంపీటీసీ మల్లికార్జున,టిడిపి మండల కో-కన్వీనర్ జాకీర్ సీనియర్ నాయకులు యరిస్వామి మైనారిటీ ప్రెసిడెంట్ ముల్లా మోయిన్, బాగోడి రాము, ముల్లా వాలి, వెంకటేష్, కురువ దర్గన్న, మల్లయ్య, నాగేంద్ర, రామాంజి, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా అంబేద్కర్ చూపిన మార్గంలో పయనించాలని నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ వేడుకలు ఐక్యతకు ప్రతీకగా నిలిచాయని నాయకులు అన్నారు.

## టేకులబోరులో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి





**కూనవరం, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా కూనవరం మండలం టేకులబోరు గ్రామంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ 135వ జయంతి అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన గ్రామ పెద్దలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, యువజన కమిటీ సభ్యులకు నిర్వాహకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతిని "సమానత్వ దినోత్సవం"గా నిర్వహిస్తూ ఆయన సమాజ న్యాయం, మహిళల హక్కులు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు. 'హిందూ కోడ్ బిల్లు' ద్వారా మహిళలకు ఆస్తి హక్కులు, విడాకుల హక్కులు, సమాన హోదా కల్పించేందుకు చేసిన పోరాటాన్ని వక్తలు గుర్తు చేశారు. కార్మికులు, పీడిత ప్రజలు, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానాయకుడిగా అంబేద్కర్‌ను కొనియాడారు. భారత రాజ్యాంగంలో అందరికీ సమాన అవకాశాలు, విద్య హక్కు, అంటరానితనం నిర్మూలన (ఆర్టికల్ 17) వంటి ముఖ్య అంశాలను చేర్చిన గొప్ప దూరదృష్టి గల నాయకుడిగా ఆయనను వక్తలు ప్రశంసించారు. కులం, మతం, లింగ భేదాలు లేని సమానత్వ సమాజం నిర్మాణమే అంబేద్కర్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని యువజన కమిటీ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు. మాల మహానాడు అధ్యక్షుడు మోతుక్కూరి వెంకన్న, ఉపాధ్యక్షుడు ఎడ్ల ఆనంద్, కోశాధికారి ఎడ్ల గణేష్, కార్పెంటర్ యూనియన్ అధ్యక్షుడు ఎడ్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు ఎడ్ల రాంబాబు, కోశాధికారి పసుపులేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..

**అంబేద్కర్ కు పూలమాలలు వేస్తున్న అంగన్వాడీ టీచర్లు**



**చాగలమర్రి, ఏప్రిల్ 14 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మండల కేంద్రమైన చాలుమర్రిలోని కొత్త ఎస్సీ కాలనీలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంగన్వాడి టీచర్లు, చంద్రకళ హసీనా వహీదా, ఇందుమతి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక కులానికి ఒక మతానికే కాదు అందరివాడు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, బహువిధ భాషా ప్రజ్ఞాశాలి, మరణం వరకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన పేదలందరికీ మహిళలకు పిల్లలకు, చట్టాలను రాసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. అలాగే తాసిల్దార్ కార్యాలయంలో, ఎంపీడీవో కార్యాలయంలో, పోలీస్ స్టేషన్లో మండలంలోని వివిధ శాఖ కార్యాలయాల్లో , అడ్డవాగు దగ్గర అంబేద్కర్ సర్కిల్ వద్ద అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి హాజరైన వారందరికీ భోజన వసతి కల్పించారు.ఈ కార్యక్రమంలో కొత్త ఏసీ కాలనీలోని అంగన్వాడి కేంద్రం లబ్ధిదారులైన మహిళలు, పిల్లలు, కిషోర్ బాలురు బాలికలు, పాల్గొన్నారు.

## గుండెపోటుతో దళిత యువకుడు మృతి..

**మృతి చెందిన యువకుడు సుబ్బరాయుడు ఫైల్ ఫోటో**



**చాగలమర్రి , ఏప్రిల్ 14( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మండల కేంద్రంలోని చాగలమర్రి గ్రామం ఎస్సీ కాలనీలో ప్రవేట్ మీసేవ కేంద్రం నిర్వాహకుడు యువకుడు సుబ్బరాయుడు (35) గుండెపోటుతో మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. అంబేద్కర్ జయంతి రోజున ఎస్సీ కాలనీలో విషాదం నెలకొంది. సుబ్బరాయుడు గత కొన్ని సంవత్సరాలుగా కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ గా పలువురికి కంప్యూటర్ నేర్పిస్తూ, ప్రైవేటు ఆన్లైన్ చేస్తూ జీవనం చేసేవాడు. నిరుద్యోగి అయిన సుబ్బరాయుడు స్వశక్తితో ఎదిగాడు. అంబేద్కర్ జయంతి నాడు గుండెపోటుతో మరణించడంతో పలువురు దళిత నాయకులు, పలు పార్టీ నాయకులు సంతాపం తెలిపి నివాళులు అర్పించారు.

## క్షుద్ర పూజలు చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని బాధితుల డిమాండ్



**హోళగుంద, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి న్యూస్):** మండల కేంద్రంలో ఇటీవల వెలుగుచూసిన క్షుద్ర పూజల ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. ఈ ఘటనపై బాధితులు మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి, తమ ఆవేదనను వ్యక్తం చేశారు. బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ నెల 3వ తేదీన స్థానిక సాయిబన్న దర్గా వెనుక ప్రాంతంలో సుమారు 23 మంది వ్యక్తుల ఫోటోలను పెట్టి, గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు నిర్వహించారు. ఈ ఆనవాళ్లు బయటపడటంతో బాధితులందరూ కలిసి అప్పట్లోనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనపై విచారణ చేపట్టి క్షుద్ర పూజ చేసిన వ్యక్తులను గుర్తించి ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం పత్రికా సమావేశంలో బాధితులు మాట్లాడుతూ క్షుద్ర పూజల విషయం తెలిసినప్పటి నుండి తమ కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని, మానసిక ప్రశాంతత కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు.కొంతమంది బాధితుల కుటుంబ సభ్యులు మానసికంగా కృంగిపోయి, అనారోగ్యం బారిన పడుతున్నారని వారు పేర్కొన్నారు. గ్రామంలో ఇలాంటి వికృత చేష్టలు గతంలో ఎన్నడూ జరగలేదని, శాంతియుత వాతావరణాన్ని దెబ్బతీస్తున్న ఇటువంటి వ్యక్తులను వెంటనే గ్రామ బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు.ఈ వ్యవహారంపై త్వరలోనే జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీలను కలిసి వినతిపత్రం సమర్పించనున్నట్లు బాధితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధితులతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని తమ మద్దతును ప్రకటించారు.

# ఘనంగా రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు





**కంబదూరు ఏప్రిల్14(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద, రాజ్యాంగ రూపశిల్పి అయినా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని దళిత, గిరిజనులతో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, కలిసి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లోకెల్లా అతిపెద్ద రాజ్యాంగం లిఖించి, రాజ్యాంగం మేరకు ప్రజాస్వామ్య దేశాల్లో పాలన కొనసాగిస్తున్నామంటే అది అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలన అని అన్నారు. మన దేశ రాజ్యాంగాన్ని ఇతర దేశాలు కూడా అనుసరిస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ, దండా వెంకటేశులు,మండల కన్వీనర్ శివన్న, ఓబుగానుపల్లి సుబ్బరాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ తిమ్మ రాయుడు, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ, గ్రామ కమిటీ అధ్యక్షులు గాజుల మారుతి, టిడిపి యువ నాయకుడు బిల్లే ప్రభాకర్, గంగిరెడ్డి, ముత్యాలు, రాళ్లపల్లి రామకృష్ణ, వన్నూర్, నారాయణస్వామి, జెసిపి మహమ్మద్, మహేష్, హరికృష్ణ, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# అపర మేధావి రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అన్నవరంలో





**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ :బి ఎస్ వి ప్రసాద్** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం అన్నవరం రైల్వే స్టేషన్ రోడ్డు అంబేద్కర్ విగ్రహం వద్ద 135వ జయంతి వేడుకలు జై భీమ్ యూత్ వారి ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా అంబేద్కర్ జయంతి సందర్భంగా జై భీమ్ యూత్ వారు మెగా రక్తదానం శిబిరం ఏర్పాటు చేయడమే కాకుండా ఎక్కువ మంది యూత్ వారు రక్తదానం చేశారు జయంతిలో భాగంగా పలువురు వృద్ధులకు పేదలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా జై భీమ్ యూత్ వారి నిర్వహించిన అంబేద్కర్ వ్యాసం రచన పోటీలల లో విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రథమ ద్వితీయ బహుమతులను సొంతం చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం చైర్మన్ ఐ.వి రోహిత్ మరియు అన్నవరం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ జి హరిబాబు చేతుల మీదుగా ఈ బహుమతులను అందజేయడం జరిగింది. తదానంతరం అంబేద్కర్ జయంతి లో భాగంగా కేకును కట్ చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా జయంతి సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ భక్తి ఆధ్యాత్మిక రంగంలో కులభేదాలు ఉండకూడదని, దళిత గిరిజన శూద్ర వర్గాలలో నే కాకుండా సమాజంలోనే కులభేదాలు పోవాలని, రిజర్వేషన్ల ద్వారా వెనుకబడిన వర్గాలకు పరిపుష్టిని అందజేసిన మహనీయులు అంబేద్కర్ గారు. చదువుతోపాటు సమాజంలో అన్ని వర్గాలని కలుపుకొని ముందుకు వెళ్లాలని అప్పుడు ప్రతి ఒక్కరూలో కుల వివక్షత పోయి సమ సమాజ నిర్మాణమునకు పునాది వేసిన వారు అవుతారని అట్టి దిశగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని కొనియాడారు. ఆకాంక్షలను నిలబెట్టడమే మనం వారికిచ్చే ఘననివాళి. ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ వారు ఆదేవిధంగా దళిత నాయకులు శెట్టి బత్తుల కుమార్ రాజా, సరమర్ల మధు, బత్తుల రవికుమార్ రాయి శ్రీనివాస్, తాటిపాక శ్రీను మరియు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

# దళితుల సమస్యలను పరిష్కరించాలి

**మాలల అభివృద్ధి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెన్నం సుధాకర్..**



**చాగలమర్రి , ఏప్రిల్ 14 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** రాష్ట్రంలో నెలకొన్న దళిత సమస్యలను వెంటనే పరిష్కరించాలని మాలల సంక్షేమ అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెన్నం సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు సుధాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత భూములు, దళితుల ఇంటి స్థలాలు, రస్తాలు, ఆక్రమణకు గురయ్యాయని వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేకించి చాగలమర్రి మండలంలో దళితులకు స్మశానాలు లేక ఎక్కడపడితే అక్కడ పాతి పెట్టాల్సి వస్తుందని, స్మశానాలను కొంతమంది ఆక్రమించారని, పరిష్కరించి దళితులకు స్మశానాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రజాస్వామ్య వ్యవస్థలో భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరూ వారికి ఇష్టమైన దేవుళ్లకు , దేవతలకు, ఆరాధించుకోవచ్చని, మతాలు మారిన, కులాలు మారవుని ప్రతి ఒక్కరికి మత స్వేచ్ఛ హక్కు ఉందని దళిత క్రైస్తవులుగా గుర్తించి ఎస్సీ కులస్తులుగా పరిగణించాలని ఉన్నత న్యాయస్థానాలను విన్నవించేందుకు రాష్ట్రంలోని వివిధ సంఘాలు సిద్ధముగా ఉన్నాయన్నారు. కులాల పేరుతో, మతాల పేరుతో, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ , బడుగు బలహీన వర్గాల పేదలను విభజించి పరిపాలిస్తున్నారని గుర్తు చేశారు. రాజకీయంగా , ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందేందుకు హక్కులను చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈయన వెంట రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు బాల సుజాత, జిల్లా అధ్యక్షుడు కమటం నగేష్, దళిత సమాఖ్య నాయకులు మధు, మైనారిటీ నాయకులు, తెలుగుదేశం పార్టీ ఎస్సీ విభాగం రాజేష్, ప్రకాష్, తదితర గ్రామాల దళిత నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లిపాకలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**పాల్గొన్న టిడిపి సీనియర్ నాయకులు కిలారి వెంకటేశ్వరరావు**

**మండల ఐటీడీపీ ఛాంపియన్ బాచినేని శ్రీకాంత్**



**ఎటపాక, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని నెల్లిపాక గ్రామంలో భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి జిల్లా నాయకులు కిలారి వెంకటేశ్వరరావు, మండల ఐటీడీపీ ఛాంపియన్ బాచినేని శ్రీకాంత్ హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి రాజ్యాంగ ఫలాలను అందించిన మహనీయుడు బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను సాధించేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆలోచనలు ఒక కులానికో, వర్గానికో పరిమితం కాదని, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయాలని ఆయన కృషి చేశారని పేర్కొన్నారు. సమాన హక్కులు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు వెంకన్న, ముప్పాల చిన్న వెంకన్న, తిరువీధుల మల్లికార్జునరావు, వంగేటి సూర్యం, గుర్రం లక్ష్మణ్ రావు, బొల్లా వెంకన్న, బొల్లా నరసింహారావు, రేపాక శంకర్రావు, ఏపూరి కేశవరావు, గొరుముచ్చు రాము, ముదిగొండ హనుమంతు, షేక్ షబీనా, గద్దల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# గిడ్డివారిపేటలో ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేధ్కర్ 135 వ జయంతి వేడుకలు







**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బీ ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం నడవపల్లి గిడ్డివారిపేట లో మంగ్లవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా గిడ్డివారిపేట గ్రామ పెద్దలు మరియు యూత్ చిన్నారుల అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి అపారమైన సేవలు అందించారని తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యకు ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈఅంబేద్కర్ అభిమానుల మధ్య భారీ కేక్ కట్ చేశారు కార్యక్రమంలో చిన్నలు పెద్దలు పాల్గోన్నారు

## గన్నవరంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు అర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు**



**ఎటపాక, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం గన్నవరం సచివాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ ప్రాంగణంలోని అంబేద్కర్ చిత్రపటానికి ప్రత్యేక అధికారి బి. నాగమణి, టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, ఎంపీటీసీ కంటే రాజు, సెక్రెటరీ సురేష్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. దేశానికి దిశానిర్దేశం చేసే అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. నేటి యువత ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, రాజ్యాంగం పట్ల గౌరవాన్ని పెంపొందించుకోవాలని, తద్వారా సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో వీఆర్వో పుష్పవతి వెల్ఫేర్ అసిస్టెంట్ జయ, ఏవో ఉదయ్ కుమార్ ఏఎన్ఎం చిన్ని వెటర్నరీ వెంకన్న బాబు, మహిళా పోలీస్ పండా లక్ష్మి, పారిశుద్ధ్య కార్మికులు దుర్గా ప్రసాద్, తిరుపతయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

**కూనవరంలో జయంతి సందర్భంగా ఘన నివాళులు**





**కూనవరం, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం కూనవరంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. కూనవరం గ్రామ శాఖ అధ్యక్షులు ఎచ్చు రవి మాట్లాడుతూ, పేదలు, బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు మరియు దేశ అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలోని అంటరానితనం నిర్మూలనకు, వివక్ష నిర్మూలనకు ఆయన అలుపెరగని పోరాటం చేశారని తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు, సమాన హక్కులు కల్పించిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ గద్దం వెంకటేశ్వర్లు, మారుపాక శ్రీనివాసరావు, గుర్రం వినయ్, గిద్దల రాంబాబు, వేల్పుల రమేష్, కూనవరం యూత్ సభ్యులు హేమంత్, గద్దం నవీన్, హిమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను నీరుగారుస్తున్న కూటమి ప్రభుత్వం: సీపీఎం నేతల ధ్వజం



**కూనవరం, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కుతోందని, మతాల మధ్య చిచ్చు పెడుతూ విభజన రాజకీయాలకు పాల్పడుతోందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల నాగేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. మంగళవారం మండలం లోని టేకులబోరు గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి మేకల నాగేశ్వరరావు, కూనవరం టౌన్ శాఖ కార్యదర్శి కొండ ఈశ్వర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, దేశంలో సెక్యులర్ విలువలను కాపాడాల్సిన పాలకులు వాటికి విరుద్ధంగా వ్యవహరిస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. కుల, మతాల పేరుతో ప్రజలను విడదీసి రాజకీయ లాభాలు పొందాలని ప్రయత్నిస్తున్న కూటమి ప్రభుత్వం, సామాజిక సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన పోరాటాలను అవమానిస్తోందని మండిపడ్డారు. దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతూ సామాన్యుల హక్కులను కాలరాస్తున్న పాలకులకు వ్యతిరేకంగా అంబేద్కర్ స్ఫూర్తితో మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాల సాధన మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాలంటే రాజ్యాంగ వ్యతిరేక శక్తులను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తాళ్లూరు శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ కామ్రేడ్స్ తెలగాని నాగరాజు, నోముల సత్యనారాయణ, గడ్డిపాటి షణ్ముఖరావు, దళిత నాయకుడు యడ్ల గణేష్, తాళ్లూరి హరి నాగ కృష్ణవంశీ తదితరులు పాల్గొన్నారు.

## డొంకరాయి అంబేద్కర్135వ జయంతి వేడుకలు ఘనంగా

**సమాన సమాజ నిర్మాణానికి అంబేద్కర్ ఆశయాలు మార్గదర్శకం ఎంపీటీసీ కరకా వెంకటరమణ.**



**మోతిగూడెం ప్రజాజ్యోతి ఏప్రిల్ 14 :**పోలవరం జిల్లా డొంకరాయి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి .ఆర్ . అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు స్థానిక అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎంపీటీసీ కరకా వెంకటరమణ హాజరై, ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమానత్వం లేని సమాజాన్ని నిర్మూలించి, సమాన హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానేత అంబేద్కర్ అని కొనియాడారు. అలాగే ఎపిజెన్‌కో డివిజనల్ ఇంజినీర్ డి. భాస్కరరావు, ఏఈఈలు, ఏఈలు, ఎస్సైలు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కమిటీ సభ్యులు మద్దెల యాకోబు, జోగారావు, శంకర్, వేణు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాంబాబు, రామకృష్ణ, రామన్న దొర, బాలుదొర, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, స్థానిక విద్యార్థులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలతో సమానత్వ సమాజ నిర్మాణం లక్ష్యం

**బాపట్ల ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మానవ హక్కుల పరిరక్షణకు జీవితాన్ని అంకితం చేసిన మహామేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు నేటికీ సమాజానికి దిక్సూచిగా నిలుస్తున్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు. యువత అంబేద్కర్ మార్గాన్ని అనుసరించి విద్యతో ముందుకు సాగి దేశాభివృద్ధికి తోడ్పడాలని ఆయన సూచించారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఈటీసీ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ముఖ్య అతిథిగా పాల్గొనగా, జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, శాసన మండలి సభ్యురాలు పోతుల సునీత పాల్గొన్నారు. జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చరిత్రపై రూపొందించిన కరపత్రాలను విడుదల చేశారు. అలాగే 94 మంది లబ్ధిదారులకు రూ.1.22 కోట్ల విలువైన 94 యూనిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల ఒక గ్రామాన్ని ఎంపిక చేసి సందర్శించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ గ్రామాలలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించడంతో పాటు పారిశుధ్య కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. అంబేద్కర్ చరిత్రపై ప్రత్యేక వర్క్‌షాప్‌లు నిర్వహించాలని సూచించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారా సమాన హక్కులు సాధ్యమయ్యాయని తెలిపారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం మైత్రి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. గ్రామాల్లో పల్లె నిద్ర కార్యక్రమాలు నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకుంటామని చెప్పారు. మహిళలు, బాలికల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.శాసన మండలి సభ్యురాలు మాట్లాడుతూ అంబేద్కర్ సమాజంలోని అట్టడుగువర్గాల అభ్యున్నతికి చేసిన కృషి విశేషమని అన్నారు. మహిళల విద్య, సాధికారతకు ఆయన చేసిన పోరాటం ఆదర్శప్రాయమని తెలిపారు. సమాజంలో సమానత్వం నెలకొల్పేందుకు ప్రతి కుటుంబం బాధ్యత తీసుకోవాలని సూచించారు.బుడా చైర్మన్ సలగాల రాజశేఖర్ బాబు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. యువత ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ జి. గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియా, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజదిబోరా, శిక్షణ అధికారి బి. శృతి, ఏఎస్‌డబ్ల్యూ సత్యనారాయణ, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు జి. చార్వాక, డి. వందనం, బుజ్జి, రెడ్ క్రాస్ చైర్మన్ నారాయణభట్టు, మోహన్ కుమార్ ధర్మ, నరసయ్య, సుందరం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు!..

**వి.ఆర్.పురం,ఏప్రిల్14(ప్రజాజ్యోతి ప్రతినిధి)** వరరామచంద్రాపురం, మండలం వైస్సార్సీపీ మండల కమిటిఆధ్వర్యంలో రేఖపల్లి గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బి.ఆర్,అంబేద్కర్, 135వ జయంతివేడుకలు ఘనంగా నిర్వహించరు.ముందుగా వచ్చినపార్టీ నాయకులు పెద్దలు అందరు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిపాలాభిషేకం చేసి జోహార్లుఅర్పించారు.మంగళవారం వైస్సార్సీపీ మండల కమిటీ.ఈ సందర్భంగా!వైస్సార్సీపీ,ఎస్.సి, సెల్ రాష్ట్రనాయకులు మాచర్ల గంగయ్య,మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, ఆర్.టి.ఐ, విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,భారత రాజ్యాంగ నిర్మాతని అయన అన్నారు. అంబేద్కర్,ఒక కులానికో మతానికో ఒక ప్రాంతానికో చెందిన వారు కాదని అంబేద్కర్ అందరి వాడని సూచించారు. మనందరికీ మార్గ దర్శకుడని చెప్పారు. ఏప్రిల్14 అయన జయంతిని జరుపుకోవడమే కాకుండా ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన నడిచినబాటలో మనమంతానడవాలని సూచించారు.అంబేద్కర్ ఆశయాలు అనుగుణంగా ఎస్సీ, ఎస్.టి,బి.సి,మైనార్టీ బడుగు బలహీన వర్గాల ప్రజల శ్రేయస్సు కొరకు,పాటు పడ్డారని వివరించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,ఆశయాలకు అనుగుణంగానే నడుచుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. అలాగే అన్ని వర్గాల వారికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారన్నారు. ప్రభుత్వం ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ, చినమట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు నియోజకవర్గం గ్రీవెన్స్ అధ్యక్షులుముత్యాల మురళి,వైస్ మండల ప్రెసిడెంట్ బంధం రాజు,ఎస్.సి,సెల్ మండల అధ్యక్షులు మాచర్ల రిషి,రైతు సంఘం మండల అధ్యక్షులు గూటలా ముత్యాలరావు, ఎస్.సి,సెల్ నాయకులు చీమల కాంతారావు, మండల కమిటి నాయకులు మోడెమ్ నరేష్,రాజుపేట ఉప సర్పంచ్ ముంజుపు రాము,సోడి చిరంజీవి,మాచర్ల వెంగలరావు,చీమల వెంకటేశ్వర్లు, రేఖపల్లి అంబేద్కర్ కాలనీ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. గొల్లగూడెంలో గొల్లగూడెం గ్రామంలో డాక్టర్ బి.ఆర్,అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని అంగన్వాడీ సెంటర్ వద్ద విద్యార్థిని విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు,పెన్సిళ్ళు,పంపిణీ చేశారు.





## అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకం.





**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) ప్రతినిధి. బోర శివారెడ్డి.**గొల్లప్రోలు లో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు. పిఠాపురం నియోజవర్గం వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్ వంగా గీతా విశ్వ నాథ్ ఆదేశాల మేరకు గొల్లప్రోలులో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా గొల్లప్రోలు స్థానిక ఎండిఓ ఆఫీస్, వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వైఎస్ఆర్సిపి నాయకులు, వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు మైనంరాజు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీ తో బయలుదేరి స్థానిక ఎస్సీ కాలనీ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని సామాజిక, న్యాయం, విద్య ప్రాధాన్యత పై ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు. యువత అంబేద్కర్ బాటలో నడిచి సమాజా అ భివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక సమానత్వం, విద్య విస్తరణ, దళితుల సాధికారత కోసం అంబేద్కర్ చేసిన పోరాటం చిరస్మరణీయమని తెలిపారు. రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమానా హక్కులు కల్పించిన గొప్ప సంస్కర్తుడుగా ఆయనను కొనియాడారు. అంబేద్కర్ బాటలో యువత పయనించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదని భారత పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిన మహనీయుడని వైఎస్ ఆర్సిపి సీనియర్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

- ప్రపంచానికి మార్గదర్శకుడు అంబేద్కర్
- ఆయన రాసిన రాజ్యాంగం భారతదేశానికి శ్రీరామ రక్ష
- ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి సువ్వారి గాంధీ

**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్ :**భారత రాజ్యాంగ రూపశిల్పి బహుముఖ ప్రజ్ఞాశాలి , స్వతంత్ర సమరయోధులు, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం అని ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి సువ్వారి గాంధీ అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆమదాలవలస పట్టణంలోని గల కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన దళిత వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత,స్వతంత్ర భారతదేశ మొట్టమొదటి న్యాయశాఖ మంత్రులు బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అన్నారు.సమాజంలో పట్టి పీడిస్తున్న అసమానతలను అణచి వేసేందుకు వ్యతిరేకంగా గళం విప్పిన పోరాడిన యోధుడు అంబేద్కర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. భారతదేశ ఉనికి ఉన్నంతవరకు ఆయన రాసిన రాజ్యాంగం పరిడవిల్లుతుందని ,ఎవరు ఎన్ని చేసినా ఆయన ఆనాడు ముందుచూపుతో రాసిన రాజ్యాంగం నేడు ఈ దేశానికి శ్రీరామరక్ష అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పోతురాజు సూర్యారావు, పేడాడ వైకుంఠరావు, అన్నెపు సూరిబాబు, పైడి విజయరమణ ,బొడ్డేపల్లి గోవిందరావు ,శ్రీనివాస్, సింహచలం గోపాలకృష్ణ, వాసు బగాది నేతాజీ, గురుగుబెల్లి రాజశేఖర్, సాయి సూర్యనారాయణ తేజ కిరణ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఐసీడీఎస్ ప్రాజెక్టులో అంగన్వాడీ యూనియన్ సమావేశం

--రాజేశ్వరి అధ్యక్షతన జరిగింది.

**కూనవరం ప్రజాజ్యోతి ఏప్రిల్ 14 :**మండలం లొ సిఐటియు అనుబంధ అంగన్వాడీ యూనియన్ ఆధ్వర్యంలో కూనవరం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సమావేశం స్థానిక సినిమా హాల్లో ఎం. రాజేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి యూటీఎఫ్ జిల్లా నాయకులు హాజరై మాట్లాడుతూ, అంగన్వాడీ కార్యకర్తలు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. కనీస వేతనాల పెంపు కోసం సమిష్టి కృషి ద్వారానే విజయం సాధించగలమని పేర్కొన్నారు. అలాగే ఐసీడీఎస్ ప్రభుత్వ విధానాలపై కూడా వారు వివరణ ఇచ్చారు.యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజేశ్వరి మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రాలకు బడ్జెట్‌లో నిధులు పెంచాలని, పిల్లలకు అందించే సౌకర్యాలను మెరుగుపరచాలని కోరారు. అంగన్వాడీ పిల్లల తల్లులకు 'వందనం' పథకం వర్తింప చేయాలని, మహిళలకు నెలకు మూడు రోజుల సెలవులు కల్పించాలని సూచించారు.ఇంకా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల ప్రచార కార్యక్రమాల్లో అంగన్వాడీ సిబ్బందిని ఉపయోగించకూడదని, అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమానికి ముందు బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పాయం సీతారామయ్య, జిల్లా కమిటీ సభ్యులు సుజాత, ప్రాజెక్ట్ యూనియన్ నాయకులు లక్ష్మి ప్రసన్న, ధర్మల రాములమ్మ, ముత్తమ్మ, కనకమహాలక్ష్మి, లలిత తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన బీజేపీ నాయకులు

**కూనవరం, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బీజేపీ నాయకులు కూనవరం మండల కేంద్రంలో ఘనంగా నివాళులు అర్పించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ నాయకత్వంలో అనేక దేశాల రాజ్యాంగా లను పరిశీలించి భారత దేశ భౌగోళిక, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రూపొందించారని నాయకులు పేర్కొన్నారు. 1946 నుంచి 1949 మధ్య రాజ్యాంగ పరిషత్ సభ్యులు రెండేళ్ల వ్యవధిలో రాజ్యాంగ రచన పూర్తి చేసి, 1950 జనవరి 26న అమల్లోకి తీసుకువచ్చారని తెలిపారు. దేశంలోని బడుగు బలహీన వర్గాల స్థితిగతులను పరిగణనలోకి తీసుకుని రిజర్వేషన్ వ్యవస్థను రూపుదిద్దారని వివరించారు.తరువాత కాలంలో మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి నాయకత్వంలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను పొడిగించడం, ఎస్సీ--ఎస్టీ కమిషన్లను వేరు చేయడం, పేద అగ్రవర్గాలకు రిజర్వేషన్లు కల్పించడం వంటి చర్యలు చేపట్టారని చెప్పారు. అలాగే ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అంత్యోదయ భావనతో విద్య, వైద్యం, సంక్షేమ రంగాల్లో అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు కూనవరం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం బీజేపీ మండల అధ్యక్షులు కరక పవన్ కుమార్, సీనియర్ నాయకులు నోముల రామారావు ఆధ్వర్యంలో జరిగింది. మహిళా మోర్చా నాయకురాలు సోయం సుధారాణి, తుర్లపాటి కృష్ణార్జునరావు, ఎడ్ల వెంకన్న, నోముల సత్యనారాయణ, సోడే బుచ్చిరాజు, మొరక సంతోషి కుమారి, గీద శ్రీనివాసరావు, బి.వి.ఎస్. నారాయణ, కిచ్చా లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## అసమానతలు లేని సమాజాన్ని కోరుకున్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



**గుంతకల్లు ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** అసమానతలు లేని సమాజాన్ని కోరుకున్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గుంతకల్లు రెవిన్యూ డివిజన ల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఎస్ హరి ప్రసాద్ యాదవ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అసమానతలు లేని సమాజా న్ని కోరుకున్నారని గుంతకల్లు రెవిన్యూ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ హరి ప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం గుంతకల్లు పట్టణం లోని రైల్వే పార్క్ నందు గల అంబేద్కర్ విగ్రహానికి చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అంటేనే ధైర్యం అని అన్నారు. పేదల తలరాతను మార్చగ లిగే శక్తి భారత రాజ్యాంగానికి ఉందన్నారు ఈ కార్యక్రమంలో సాయి మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రణస్థలంలో ఫైర్ డిపార్టెంట్ వారోత్సవాలు

- ఫైర్ డిపార్టెంట్ సేవలు సమాజానికి అత్యంత అవసరం
- ప్రమాద సమయంలో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టే ఫైర్ సిబ్బంది సేవలు గర్వకారణం
- ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు



**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్:** ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలంలో ఫైర్ సేఫ్టీ ఫైర్ డిపార్ట్మెంట్ హేమ సుందర్ వారిచే ఏప్రిల్ 14 నుంచి 20 వరకు నిర్వహించే ఫైర్ డిపార్ట్మెంట్ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు పాల్గొని పోస్టల్స్ పాంప్లెట్స్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపార్ట్మెంట్లో ప్రధానమైన డిపార్ట్మెంట్ ఫైర్ డిపార్ట్మెంట్ అని కొనియాడారు. ప్రమాదంలో ప్రాణాలని త్యాగం చేస్తూ ప్రజల ఆస్తులను ప్రాణాలను అర్పించిన ప్రతి ఒక్క ఫైర్ డిపార్ట్మెంట్ సిబ్బంది సేవలు గర్వించదగ్గ విషయం అని వారికి సుమాంజలి తెలిపారు. ఈ కార్యక్రమంలో దన్నాన సత్తిబాబు వంశి ప్రభాకర్ హాస్పిటల్ డైరెక్టర్ సోమి నాయుడు ఫైర్ ఎస్ఐ ,మిగతా సిబ్బంది అప్పారావు సీతారాం విద్యార్థులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో అంబేద్కర్ జయంతి నిర్వహణ




**రాయచోటి ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నాడు భారత రాజ్యాంగ శిల్పి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. వెంకటరమణ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం, విద్య యొక్క ప్రాధాన్యత గురించి అంబేద్కర్ చూపించిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు.విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, విద్యార్థులు కష్టపడి చదువుకుని సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి సుబహాన్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగ పతి ఏ. కరుణాకర్, సైన్స్ అండ్ హ్యూమానిటీ విభాగ అధిపతి డాక్టర్ ఎన్. నాగేంద్ర , మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి. శ్రావణ్, పాలిటెక్నిక్ ఇంచార్జ్ వి. ప్రతాప్ రావు అధ్యాపకులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలే మా పనితీరుకు మార్గదర్శకం

**- జిల్లా ఎస్పీ**

**బాపట్ల ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమాన న్యాయం, ప్రజా రక్షణ లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తోందని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి భారతీయుడి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని వీసీ హాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి ఎస్పీ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందికి స్వయంగా మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగం ద్వారా న్యాయం, స్వేచ్ఛ అనే విలువలను సమాజానికి అందించారని తెలిపారు. విద్య ద్వారానే వెనుకబడిన వర్గాల అభ్యున్నతి సాధ్యమని అంబేద్కర్ విశ్వసించారని పేర్కొన్నారు.మహిళలు, పిల్లలు, ఎస్సీ, ఎస్టీ వర్గాల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, చట్టం ముందు అందరూ సమానమే అనే భావనతో పోలీస్ శాఖ పనిచేస్తోందని ఎస్పీ వివరించారు. బాధితుల పట్ల సున్నితంగా వ్యవహరిస్తూ శాంతిభద్రతలను కాపాడటం తమ ప్రధాన బాధ్యతగా తీసుకుంటున్నామని చెప్పారు. అంతకుముందు బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్, బాపట్ల కలెక్టర్ డా. వినోద్ కుమార్ వి ఐఏఎస్, ఇతర ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి బాపట్ల పట్టణంలోని జమ్ములపాలెం ఫ్లైఓవర్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల, సీసీఎస్ డీఎస్పీలు సిహెచ్ చంద్రమౌళి, పి. జగదీష్ నాయక్, అడ్మిన్ ఆర్ఐ షేక్ మౌలుద్దీన్, ఎస్బి, ఎస్బి2, సోషల్



మీడియా, పీజీఆర్ఎస్ విభాగ సిబ్బంది, బాపట్ల పట్టణ, రూరల్, రూరల్ సర్కిల్ సీఐలు బి. నారాయణ, ఎమ్. రాంబాబు, వి. సూర్యనారాయణ, కె. శ్రీనివాసరావు, ఆర్. రాంబాబు, పి. ప్రభాకర్, బి. హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.మీకు కావాలంటే దీన్ని ఇంకా

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు

**రాయచోటి ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** భారతదేశంలోని ప్రజలందరికీ సమాన ఓటు హక్కు కల్పించి,పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన రాయచోటి టిడిపి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదరవల్లి, యం డి పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ గారు మరియు రాయచోటి జనసేన నాయకులు నిమ్మనపల్లి పవన్ కుమార్ భారత రాజ్యాంగ నిర్మాత, భారతదేశానికి మొట్టమొదట న్యాయశాఖ మంత్రిగా పనిచేసి పేద బడుగు బలహీన వర్గాలకు కోసం నిరంతరం పోరాటం చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపి భారతదేశంలోని పౌరులందరికీ సమాన ఓటు హక్కు కల్పించి దేశానికి విశిష్ట సేవలందించిన మహనీయుడు గొప్ప రాజనీతజ్ఞుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా యండి పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ గారి ఆధ్వర్యంలో రాయచోటి పట్టణ టిడిపి అధ్యక్షులు బోనమల ఖాదరవల్లి గారు మరియు జనసేన రాయచోటి నాయకులు నిమ్మనపల్లి పవన్ కుమార్ గారు అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం మాసాపేట వద్ద ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాయచోటి పట్టణ టిడిపి అధ్యక్షులు బోనమల ఖాదరవల్లి గారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు భారతదేశ రాజ్యాంగాన్ని నిర్మించి మొట్టమొదట న్యాయశాఖ మంత్రిగా పనిచేసి దేశానికి విశిష్ట సేవలు అందించారని, ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటిలను శూద్రులుగా భావించి ఎస్సీ,ఎస్టీలను కుల వివక్షతతో అంటరాని వారిగా చూసిన ఈ సమాజంలో వారి హక్కుల పరిరక్షణ కోసం ఎంతో కృషి చేసిన మహానుభావుడు, భారతదేశంలో భూస్వాములకు, ధనికులకు మాత్రమే ఓటు హక్కు ఉండాలని భావించిన ఆనాటి కొంతమంది ద్రోహులకు,కుల వివక్షత చూపే వారికి దీటుగా ఎదురు నిలబడి దేశంలోని పౌరులందరికీ సమాన ఓటు హక్కును కల్పించి దేశ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం పాటుపడిన గొప్ప రాజనీతజ్ఞుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అని అన్నారు. అనంతరం యండిపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ గారు మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ గారి పూర్తి పేరు భీమరావ్ రాంజీ అంబేద్కర్.భారతదేశ చరిత్రలో అత్యంత ప్రముఖ నాయకుల్లో ఒకరు. ఆయన న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సామాజిక సంస్కర్త, అధ్యాపకుడు మరియు భారత రాజ్యాంగ నిర్మాతగా ప్రసిద్ధి చెందారు. అంటరానితనం, కుల వ్యవస్థ, సామాజిక అసమానతలను నిర్మూలించడం కోసం ఆయన చేసిన పోరాటం అపారం. దళితులు, బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి వల్ల ఆయనను "బాబాసాహెబ్" అని ప్రేమగా పిలుస్తారు. ఆయన జననం మరియు బాల్యం భీమరావ్ రాంజీ అంబేద్కర్ గారు 1891 ఏప్రిల్ 14న జన్మించారు. ఆయన బాల్యంలోనే అంటరానితనం ఎదుర్కొన్నారు. స్కూలులో ఇతర పిల్లలతో కలవకుండా మూలలో కూర్చోబెట్టేవారు. అంబేద్కర్ గారు చిన్నతనం నుంచి చదువుపై అపారమైన ఆసక్తి చూపారు. 1912లో ముంబై విశ్వవిద్యాలయం నుంచి బి.ఏ. పట్టం పొందారు. దీ1913లో అమెరికాలోని కొలంబియా విశ్వవిద్యాలయంలో చేరి 1915లో ఎం.ఏ., 1916లో పి.హెచ్.డి. పట్టాలు సాధించారు.తర్వాత లండన్ స్కూల్ ఆఫ్ ఎకానమిక్స్‌లో డి.ఎస్.సి. (డాక్టర్ ఆఫ్ సైన్స్) మరియు లండన్ బార్ అట్ లా పట్టాలు పొందారు. న్యాయం, ఆర్థిక శాస్త్రం, సామాజిక శాస్త్రాల్లో ఆయన సాధించిన విద్యా సాధనలు అపూర్వం.ఆయన స్వతంత్ర లేబర్ పార్టీ స్థాపించి రాజకీయ రంగంలోకి అడుగుపెట్టారు.రాజ్యాంగ




నిర్మాణం మరియు రాజకీయ జీవితం 1947లో స్వతంత్ర భారతదేశ మొదటి న్యాయ మంత్రిగా నియమితులయ్యారు. రాజ్యాంగ సభలో డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్‌గా భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. రాజ్యాంగంలో సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం, అంటరానితనం నిషేధం వంటి అంశాలు ఆయన సూచనల మేరకు చేరాయి. 1951లో న్యాయ మంత్రి పదవికి రాజీనామా చేశారు.ఆయన కులాలు, మతాలు, సామాజిక అడ్డంకులను అధిగమించి సమాన సమాజం కోసం అమర పోరాటం చేశారు అని అన్నారు.అనంతరం రాయచోటి జనసేన నాయకులు నిమ్మనపల్లి పవన్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత గొప్ప రాజనీతిజ్ఞుడు అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి వేడుకలను రాయచోటి పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం చాలా సంతోషదాయకమైన ప్రతి ఒక్కరూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, యం డి పి ఎస్ నాయకుడు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంబేద్కర్ గారి ఆలోచనలు ఈ దేశ భవిష్యత్తుకు వెలుగు దీపం

**అంబేద్కర్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు టీడీపీ కట్టుబడి ఉంది**

**సుగవాసి ప్రసాద్ బాబు**

**రాయచోటి, ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా రాయచోటి పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం ప్రాంగణం సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ గారు రచించిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య గ్రంథమని, ఇది ప్రతి భారతీయుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం, సోదరభావం వంటి విలువలను అందించిందని తెలిపారు. సామాజిక వివక్షపై పోరాడుతూ, బడుగు బలహీన వర్గాలకు హక్కుల పరిరక్షణ కోసం అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు.ప్రత్యేకించి విద్యనే మార్గంగా చేసుకొని ప్రజలను చైతన్యవంతులను చేసిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని కొనియాడారు.అంబేద్కర్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.టీడీపీ జాతీయ అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో, యువనేత శ్రీ నారా లోకేష్ గారి మార్గదర్శకత్వంలో రాష్ట్రంలో ప్రజల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా అమలవుతాయని తెలిపారు.సమాజంలో ప్రతి ఒక్కరూ అంబేద్కర్ గారి బాటలో నడిచి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కోరారు.అంతేకాకుండా జయంతి సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక సభ్యులు వంగిమల్ల రమణ,అంబేద్కర్ విగ్రహ సాధన కమిటీ సభ్యులు రెడ్డెయ్య, సిపిఎం నాయకులు



రామాంజులు, జిల్లా విజిలెన్స్‌డ మానిటరింగ్ కమిటీ సభ్యులు మనోహర్, మాల మహానాడు సంఘం నాయకులు పల్లం రామచంద్ర, వడ్డెర సంఘం నాయకులు జీవానందం, రజక సంఘం శ్రీనివాసులు,బంజారా సంఘం నాయకులు శంకర్ నాయక్, ప్రజా సంఘ నాయకులు రవిశంకర్, హరిబాబు, మాజీ కాన్సిలర్ సహదేవ, ఎమ్మార్పీఎస్ నాయకులు అశోక్, రాంబాబు, వరిగ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న జగ్గంపేట లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చిన్నజగ్గంపేట (ప్రజా జ్యోతి) ప్రతినిధి. బోర శివారెడ్డి.**చిన్న జగ్గంపేట రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి తుమ్మల రామస్వామి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . అంబేద్కర్ విగ్రహానికి మంగం సుబ్రహ్మణ్యం ఏర్పాటుచేసిన నూతన స్లాబ్ ను చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిసి బి చైర్మన్ కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల రామస్వామి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు దేశానికి మార్గదర్శకమని , సామాజిక న్యాయం, సమానత్వం, విద్యాఅ భివృద్ధి కోసంచేసిన కృషి అపారమని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడుస్తున్న ఏకైక నాయకుడు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం, యువతకు ప్రోత్సాహం, సామాజిక సమానత్వం, సాధనలో పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని తెలిపారు. జనసేన పార్టీ అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందులో ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందని ప్రతి గ్రామంలో సామాజిక న్యాయం కోసం పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేసి అన్నదానం తుమ్మల బాబు చేతుల మీదుగా ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు, బస చిట్టిబాబు, తాటిపర్తి జనసేన పార్టీ ఇంచార్జ్ సమినిడి అప్పారావు, వీర బాబు, బండి సాయి, వడ్డీ రాజశేఖర్ జనసేన పార్టీ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

**పేదల ఆకలి తీరనుంది.**

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-**యం. నరేష్. పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో బుధవారం ప్రారంభం కానున్న అన్నా క్యాంటీన్ పనులను స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పరిశీలించారు. క్యాంటీన్ నిర్మాణం, సౌకర్యాల ఏర్పాట్లు, శుభ్రత, భద్రత వంటి అంశాలను ఆయన సమగ్రంగా తనిఖీ చేశారు.పనులు వేగవంతంగా పూర్తి చేసి, సమయానికి క్యాంటీన్ ప్రారంభించేందుకు కృషి చేస్తున్న సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు. అలాగే ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వర్మ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎస్ వి ఎస్ ఎన్ వర్మ...**



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** గొల్లప్రోలు ప్రతినిధి. బోర శివారెడ్డి.గొల్లప్రోలు పట్టణంలోని ఎస్సీ పేట లో రాజ్యాంగ నిర్మాత, నవభారత విజ్ఞాన ప్రదాత, భారతరత్న డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ గారి 135వ జయంతిని అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్.వర్మ గుండ్ర సుబ్బారావు బాబాసాహెబ్ అంబేద్కర విగ్రహానికి పూలమాలలు వేసి కేకు కట్ చేసి దళిత సంఘ నాయకులకు తినిపించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ వర్మ అంబేద్కర్ కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదు, ఆయన ఒక గొప్ప శక్తి. అణగా రిన వర్గాల గొంతుకగా, అంట రానితనంపై పోరాడిన యోధు డిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారు. ఏప్రిల్ 14, 1891న మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో జన్మించిన ఆయన, చిన్నతనం నుంచే ఎన్నో అవమానాలను ఎదుర్కొన్న ప్పటికీ, విద్యే విముక్తి మార్గమ ని నమ్మారు.ప్రపంచంలోనే అతిపెద్దదైన భారత రాజ్యాం గాన్ని రచించి, దేశ ప్రజలంద రికీ సమాన హక్కులు, స్వేచ్ఛ మరియు సామాజిక న్యాయా న్ని అందించిన మహనీయు డు. కేవలం దళితుల కోసమే కాకుండా, మహిళలకు ఆస్తి హక్కు, సమాన హోదా కల్పించడం కోసం 'హిందూ కోడ్ బిల్లు' కోసం పోరాడిన గొప్ప సంస్కర్త అంబేద్కర్. కొలంబియా యూనివర్సిటీ మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి అత్యున్న త డిగ్రీలు పొందిన ఆయన, "చదువు, సమీకరించు, పోరాడు" అనే నినాదంతో యువతకు స్ఫూర్తినిచ్చారు."చరిత్రను మర్చిపోయిన వారు చరిత్రను సృష్టించలేరు" అని అంబేద్కర్ చెప్పిన మాట లను మనం ఎప్పుడూ గుర్తుం చుకోవాలి. ఆయన ఆశయా లను కేవలం విగ్రహాలకు పూల మాలలు వేయడంతో ఆపేయ కుండా, మన జీవితాల్లో ఆచరించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి. అని అన్నారు. అనంతరం రాజ్యాంగ అవగాహన కల్పించారు ఈ కార్యక్రమాల టిడిపి నాయకులు పట్టణ అధ్యక్షులు గుండ్ర సుబ్బారావు , నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ అందరివాడు,,, అన్నివర్గాలుకు, చెందినవాడు,బిజెపి అధ్యక్షుడు, చిట్టా మధు,,,



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) ప్రతినిధి. బోర శివారెడ్డి.**,135వ జయంతి కార్యక్రమం,, గొల్లప్రోలు బిజెపి పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు ఆధ్వర్యంలో, 135వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని, మండల పరిషత్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ గురించి పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు మాట్లాడుతూ, ఏప్రిల్ 1891 జన్మించిన బాబాసాహెబ్ గా ప్రసిద్ధి చెందిన డాక్టర్ అంబేద్కర్ ప్రత్యేక న్యాయ నిపుణులు, ఆర్థిక వేత మరియు సామాజిక సంస్కృత భారత రాజ్యాంగ నిర్మాత రాజకీయ నాయకులు, జాతీయ స్మార్తక సహనం ప్రతిభావంతులైన రచయిత చరిత్రకారుడు, న్యాయవాది, మానవ శాస్త్రవేత్త,మరియు రాజకీయనేత, అణగారిన బడుగు బలహీన వర్గాలకు మహనీయులు, భారతరత్న, అంబేద్కర్ అందరివాడు,అన్ని వర్గాలకు చెందినవాడు, భారతదేశ చరిత్ర పుటల్లో ప్రత్యేక స్థానం ఉన్న వ్యక్తి,అంబేద్కర్ పుట్టిన రోజు సమానాత్వం దినోత్సవని కూడా పిలుస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కర్రి సత్యనారాయణ, మలిరెడి నారాయణరావు, ప్రధానకార్యదర్శిలు చీపూరి భాస్కరరావు, మేడసాని కామరాజు, ఓబీసీ వియ్యపు రాములు, తంగెళ్ళ బాబురావు, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ కృషి

**...తాసిల్దార్ పి. రామకృష్ణ**



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) ఏప్రిల్::14** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంద రి హృదయాలలో చిర స్మరణీయంగా నిలిచిపో యారని మండల రెవె న్యూ అధికారి అచ్చుతా పురం గ్రామ పంచాయ తీ స్పెషల్ ఆఫీసర్ పి రామకృష్ణ అన్నారు. సోమవారం అచ్యుతా పురం గ్రామంలో ఎస్సి పేటలో మాల మహా నాడు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించి న అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి ప్రణవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ దేశాల రాజ్యాంగాలను చదివి భారతదేశానికి అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించారన్నారు. అంటరానితనాన్ని నిర్మూలించి సమ సమాజ నిర్మాలన కోసం రాజ్యాంగం అనే ఆయుధాన్ని తయారు చేశారన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు రైతు అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ, గోకవరం గవర్నమెంట్ హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పిట్టా అరుణ్, పంచాయతీ కార్యదర్శి ప్రణవ్, విలేజ్ రెవెన్యూ అధికారి దివాకర్ బాబు, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and